విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

సాహితీ ఫార్మా కంపెనీ మృతులకు కోటి రూపాయల పరిహారం ఇవ్వాలి

- తరచూ జరుగుతున్న ప్రమాదాలకు మంత్రి అమర్నాథ్ బాధ్యత వహించాలి
- ఏఐటియుసి జిల్లా నేత దొరబాబు డిమాండ్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : అచ్యుతాపురం ఎస్ ఈ జెడ్ సాహితీ ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాదంలో మరణించిన కార్మికులకు కోటి రూపాయలు ఇవ్వాలని ఏఐటి యుసి జిల్లా నేత రాజాన దొరబాబు డిమాండ్ చేశారు. గాయపడిన కార్మికులకు మెరుగైన వైద్య సేవలందించాలని డిమాండ్ చేశారు. అనకాపల్లిలో జరిగిన ఏఐటియుసి సమావేశంలో జిల్లా నేత రాజాన దొరబాబు మాట్లాడుతూ. పొల్యూషన్ బోర్డ్, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వారి నిర్లక్ష్య కారణంగానే తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని దొరబాబు ఆరోపించారు. పరిశ్రమల యాజమాన్యం భద్రత ప్రమాణాలు పాటించకపోయిన చర్యలు తీసుకోవడంలో అధికారులు తీవ్రమైన నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు.పరిశ్రమల శాఖ మంత్రి అమర్నాథ్ గారు సేఫ్టీ ఆడిటింగ్ సక్రమంగా జరుగుతుందని చెప్పడం చాలా విడ్డూరంగా ఉందని దొరబాబు విమర్శించారు. పరిశ్రమల ప్రమాదాలు జరిగి కార్మికులు చనిపోతుంటే బాధితులు పక్షాన ఉండవలసిన ప్రజా ప్రతినిధులు ,ప్రభుత్వ అధికారులు కంపెనీ యాజమాన్యానికి తొత్తుగా వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు.పరిశ్రమలల్లో లో నిర్వహిస్తున్న సేఫ్టీ ఆడిటింగ్ రిపోర్టర్ ను బహిర్గతం చేయాలని ఏఐటియుసి డిమాండ్ చేస్తుందన్నారు.ప్రమాదాలు జరుగుతున్న సమయంలో కంపెనీ మేనేజ్మెంట్ చాలా దారుణంగా వ్యవహరిస్తున్నాయని,సరైన వివరములను తెలియజేయకుండా దోబూచులాడుతున్నాయని ఆక్షేపించారు. ప్రమాదాలు జరుగుతున్న నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వారి కార్యాలయాన్ని ముట్టడిస్తామని అలాగే ప్రజా ప్రతినిధులకు బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు సాయి, ఈశ్వరరావు, సంతోష్ సత్యనారాయణ. అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ధృవపత్రాలపై ముఖ్యమంత్రి జగన్ ఫోటోతో హాలోగ్రామ్ స్టిక్కర్

విశాలాంధ్ర - పాయకరావుపేట : వైసీపీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తన మార్క్ చూపించడం కోసం చేస్తున్న ప్రయత్నాలు అన్ని ఇన్ని కావు. ప్రచారం కోసం ఎంతో ఖర్చు చేస్తూ ప్రభుత్వం పంపిణీ చేసే వాటిపై జగన్ ఫోటో ఉండే విధంగా చూస్తున్నారు. పట్టాదారు పాసుపుస్తకాలు, గోడలకు అంటించే స్టిక్కర్లు, సెల్‌ఫోన్‌కు అంటించుకునే స్టిక్కర్లు ఇప్పటికే ప్రచారంలో ఉన్నాయి. తాజాగా జగనన్న సురక్ష పేరుతో ఇస్తున్న ధృవపత్రాల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తన ప్రచారం వాడుకున్నారు. భారత ప్రభుత్వ చిహ్నంతోపాటు జగన్ ఫోటో ఇప్పటికే ధృవపత్రాలపై ఉంది. వీటితోపాటు తాజాగా ఇస్తున్న ధృవపత్రాల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఫోటోతో ఉన్న హాలోగ్రామ్ స్టిక్కర్లను అంటించారు. ధృవపత్రం పంపిణీ చేసే సమయంలో జగన్ ఉన్న హాలోగ్రామ్ స్టిక్కర్‌ను అంటించి లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నారు.

జగనన్న సురక్ష సమావేశం ద్వారా సర్టిఫికెట్లు అందజేత

విశాలాంధ్ర - ఆనందపురం : ఆనందపురం గ్రామ సర్పంచ్ చందక లక్ష్మి అధ్వర్యంలో అనందపురం గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భీమిలి ఇంచార్జ్ ముత్తంశెట్టి. మహేష్ , డిప్యూటీ కలెక్టర్ పద్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మాట్లాడుతూ ఈ నాలుగేళ్ల లో వై ఎస్ ఆర్ పరిపాలనలో పేద ప్రజలకు నవరత్నాల పేరుతో అనేక సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు చేకూరాలని, అలానే సాంకేతిక లోపాలతో ఎవరైనా మిగిలి ఉంటే ఈ జగనన్న సురక్ష అనే కార్యక్రమం ద్వారా వాళ్లు కూడా లబ్ధి పొందుతారని,విద్యార్థులకు కులము, ఆదాయ, పత్రాలు,వివాహమైన వారికి మ్యారేజ్ సర్టిఫికెట్స్ జనన,మరణ ధృవీకరణ పత్రాలు కూడా ఈ సురక్షలో మీరు అప్లై చేసుకున్నందుకు వెంటనే పరిష్కారం కూడా దొరుకుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ లోకవరపు రామారావు, ఎంపిపి మజ్జి శారద ప్రియాంక, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు, వైసీపీ నాయకులు చందక సూరిబాబు, సచివాలయం కన్వీనర్ షిణగం రామారావు , కార్యదర్శి శ్రీరామ్ మూర్తి, వైస్ సర్పంచ్ రమణమ్మ,చందక శంకర్, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష పథకం సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - యస్. రాయవరం : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టా త్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకం ను సద్వినియోగం చేసుకోవాలని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు అన్నారు. శనివారం మండలంలోని ఎస్ రాయవరం తిమ్మాపురం గ్రామ సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష పథకం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు క్షేత్రస్థాయిలో అన్ని పథకాలతో పాటు వ్యక్తిగతమైన ధ్రువ పత్రాలు అందించాలని ముఖ్య ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జెడ్ పిటిసి కాకర దేవి ఎంపీపీ కోన లోవ లక్ష్మి,మండల ప్రత్యేకాధికారి లక్ష్మిపతి, ఎంపిడిఓ రామచంద్రమూర్తి, మాజీ ఎంపీపీ బొలిశెట్టి శారదాకుమారి, వైసీపీ జిల్లా కోశాధికారి బొలిశెట్టి గోవిందరావు, సర్పంచులు కర్రి సత్యనారాయణ, భూపతి అప్పారావు, వైసీపీ మండల కన్వీనర్ కొణతాల శ్రీనివాసరావు, వైసీపీ నాయకులు పోలిశెట్టి పెద ఈశ్వరరావు, అల్లాడ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసింహ గర్జన బహిరంగ సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - వి.మాడుగుల : ఈనెల 23న విజయవాడలో నిర్వహించు ప్రజాసింహ గర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆర్ సి పై రాష్ట్ర నాయకులు వాయిబోయిన శేఖర్ యాదవ్ అన్నారు శనివారం స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయందగ్గర వాల్ పోస్టర్ విడుదలచేసారు ఈ సందర్భముగా అయన మాట్లాడుతూ బడుగు అన్న దాతల భరోసా అరాచకాలపై జరుగు ఈ సభను జయప్రదం కోరారు ఈకార్యక్రమంలో పి కృష్ణ వేణు భవాని కుమారి లక్ష్మీ పార్వతి అప్పారావు చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

రేపు విభిన్న ప్రతిభావంతుల జాబ్ మేళా

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు : విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో యంగ్ ప్రొఫెషనల్స్, నేషనల్ కెరీర్ సర్వీసు, మినిస్ట్రీ ఆఫ్ లేబర్ ఎంప్లాయిమెంట్, గవర్న్ మెంట్ ఆఫ్ ఇండియా, యూత్ ఫర్ జాబ్స్ సహకారంతో అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు కలక్టరు కార్యాలయము వద్ద ఈనెల 3 న ఉదయం 10-30 గంటలకు విభిన్న ప్రతిభావంతులకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు ఆ శాఖ సహాయ సంచాలకులు ఒక ప్రకటనలో తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉన్న విభిన్న ప్రతి భావంతులు వారి యొక్క విద్యార్హత ధ్రువ పత్రములు, ఆధార్ సదరం సర్టిఫికేట్స్ తో సహా సోమవారం హాజరు కావలసిందిగా కోరారు.

ఆక్రమించిన భూమి వద్ద రైతుల ధర్నా

విశాలాంధ్ర - పద్మనాభం : మండలంలోని పాండ్రంగి పంచాయతీ బర్లపేట గ్రామానికి చెందిన రైతులు తమ భూములతో ఇవ్వాలని ఆక్రమించిన స్థలం వద్ద ధర్నా నిర్వహించారు. తరతరాలుగా మేము జీవనోపాధి ఇదే భూమిపై పొందుతూ ఉన్నామని వర్షాధార పంటలు పెట్టుకుంటూ జీవనం సాగిస్తున్నామని అలాగే కొంత భూమి గొర్రెలు మందకు మరియు పాడి పశువులకు కల్లాలుగా ఉపయోగించుకోవడం జరుగుతుందని సుమారు గ్రామంలోని ఉన్న 82 మంది రైతులు ఈ భూమిపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారని అస్మాత్తుగా రూపాకుల రవికుమార్ అనే వ్యక్తి వచ్చి తమ తల్లిదండ్రుల పేరు మీద ప్రభుత్వం ఈ భూమి ఇచ్చిందని సత్వరమే మీరు ఖాళీ చేయించాలని చెప్పి పోలీసులు సహకారంతో ఖాళీ చేయించి కొంతమంది రైతులు ఇదేంటి అని ఎదురు తిరిగితే వాళ్ళని రాజకీయ పలుకుబడితో పోలీస్ స్టేషన్లో బంధించి చాలా ఇబ్బంది పెట్టారని అన్నారు.

ఎన్.ఎస్.టి.ఎల్ డైరెక్టర్‌గా డాక్టర్ అబ్రహం వరుగీస్

విశాలాంధ్ర - గోపాలపట్నం : స్థానిక ఎన్.ఎస్. టి.ఎల్ డైరెక్టర్‌గా డాక్టర్ అబ్రహం వరుగీస్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన కేరళ విశ్వవిద్యాలయం మరియు ఐఐ.టి. ఢిల్లీ పూర్వ విద్యార్థి అయిన డాక్టర్ అబ్రహం వరుగీస్ ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్‌లో డాక్టరేట్, ఇంజనీరింగ్ స్ట్రీమ్‌లో ఉత్తమ పి. హెచ్ డి లో బంగారు పతకాన్ని అందు కున్నారు. నౌకాదళ వ్యవస్థల రూపకల్పన, అభివృద్ధిలో మూడు దశా బ్దాలకు పైగా విస్తృత అనుభవం, ప్రయోగశాలలో నీటి అడుగున ఆయుధాల స్వదేశీ అభివృద్ధికి నాయకత్వం వహించారు. ఐ. ఈ.ఈ.ఈ విశాఖపట్నం బే సెక్షన్ చైర్మన్ మరియు అనేక ప్రొఫెషనల్ సొసైటీల ఫెలోగా ఉన్నారు. డి.ఆర్.డి.ఓ నేవల్ సిస్టమ్స్ మెటీరియల్స్ డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ వై.శ్రీనివాసరావు స్థానంలో ఆయన బాధ్యతలు చేపట్టారు.

చింతలపూడికి జన్మ దినోత్సవ శభాకాంక్షలు

విశాలాంధ్ర - సింహాచలం : గ్రేటర్ విశాఖ మాజీ శాసనసభ్యులు చింతల పూడి వెంకటరామయ్య పుట్టినరోజు సందర్భంగా గాజువాకలో ఆయన స్వగృహమునందు మాజీ శాసనసభ్యులు తిప్పల గురుమూర్తిరెడ్డితో పాటు జీవీఎంసీ కో ఆప్షన్ మెంబర్ బెహరా భాస్కర రావు ఆయనకు ముందుగా దుశ్శాలువ కప్పి పుష్పగుచ్చానందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 92వ వార్డు అధ్యక్షులు జి.అప్పలస్వామి నాయుడు, కంపర సత్తిబాబు, కంపర కోటేశ్వరరావు, సురేష్ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - కె కోటపాడు : ఈనెల 22 వరకు జరగనున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని ఎంపీడీవో కె శచిదేవి తెలిపారు. మండలంలోని 22 గ్రామ సచివాలయాల పరిధిలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే గ్రామ వాలంటీర్లు గృహసారథులు ఇంటింటి సర్వే నిర్వహించారని , అవసరమైన వారికి 11 రకాల ధ్రువపత్రాలను ఉచితంగా అందజేస్తారని అన్నారు. ఇందుకోసం మండల వ్యాప్తంగా రెండు టీములు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఒక టీం లో ఎంపీడీవో , డిప్యూటీ తహసీల్దార్ రెండవ టీం లో తహసీల్దార్ , ఈవో పి ఆర్ డి ఉంటారని అన్నారు. ధ్రువపత్రాలను అప్పటికప్పుడే అందించడం జరుగుతుందని , ఇంకా ఏమైనా వినతులు ఉన్నట్లయితే జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అందించడం జరుగుతుందన్నారు.

822 వ రోజుకు ఉక్కు దీక్షలు

విశాలాంధ్ర - మల్కాపురం : స్టీల్ ప్లాంట్ ప్రైవేట ీకరణకు వ్యతిరేకంగా రిలే నిరాహార దీక్షలో నేటికీ 822 వ రోజు, శనివారం నిర్వహించిన దీక్షలోఐ ఎన్ టీ యు సి నాయకులు, పాల్గొని మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రభుత్వ రంగ సంస్థలోనే కొనసాగాలని, కేంద్ర ప్రభుత్వం తీర్మానం అయ్యేంత వరకు ఈ దీక్ష కొనసాగుతుందని, పెరిగిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించాలని, కొత్తగా తీసుకొచ్చిన నాలుగు కార్మిక కోడుల ను రద్దు చేయాలని, విశాఖ ఉక్కు పరిశ్రమకు సొంత గనులు కేటాయించాలని, కార్మికుల వేజ్ రెస్యూమ్ కావాలని నిరసన కార్యక్రమంలో పాల్గొని డిమాండ్ చేయడమైనది, ఈ కార్యక్రమం లో జిల్లా జనరల్ సెక్రెటరీ బోగవల్లి నాగభూషణం , వీరి ఆధ్వర్యంలో ఐ ఎన్ టి యు సి నాయకులు సి.హెచ్ దేవుడు, జి.అప్పన్న, సత్తిబాబు, జి.నర్సింగ్ రావు, బి.అప్పలరాజు తదితరులు పాల్గొని నిరసన తెలియజేయడమైనది.

నేడు బొర్రా గుహలను సందర్శించనున్న కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రాజి

విశాలాంధ్ర - అనంతగిరి : మండలంలో గల ప్రముఖ పర్యటక కేంద్రమైన బొర్రా గుహలు నేటి మధ్యాహ్నం కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రాజి సందర్శించనున్నారని సమాచార శాఖ పత్రిక ప్రకటనలో తెలిపారు. అలాగే మండలంలో సోమవారం పర్యటించనున్నారని వారు గరుగుబిల్లి పంచాయితీ నందివలస వూటగెడ్డ గ్రామాలను అలాగే మధ్యాహ్నం బీంపోల్ పంచాయతీ లోవ బి కొత్తవలస గ్రామాలను సందర్శిస్తారని వారు తెలిపారు

గత సంవత్సరం పంట బీమా నగదు 8న జమ

విశాలాంధ్ర - యలమంచిలి : గతేడాది ఖరీఫ్ సీజన్‌లో ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతులకు కొంతమేర ఊరట లభించనుంది. మండల ంలో మేజర్ పంచాయతీ ఏటికొప్పాక గ్రామంలో గత ఏడాది ఖరీఫ్ కాలంలో వరి పంట వేసిన రైతులకు తక్కువ దిగుబడి ఆధారంగా పంట భీమా వచ్చినట్లు శనివారం నాడు యలమంచిలి మండల వ్యవసాయాధికారి రొనంకి రవి ప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో గతేడాది వరిపంట వేసిన 515 మందికిగాను 1624 సర్వే నెంబర్లు ఉండగా మొత్తం రూ.38.96 లక్షల రూపాయల మంజూర య్యాయని ,ఈ నగదు రైతుల ఖాతాలలో జూలై 8 వ తేదీన జమ కానున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు ఎస్.రాము, ఎంపిటిసి రవి,గ్రామ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : ఎంపీపీ నీలవేణి

విశాలాంధ్ర - అనంతగిరి : పభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో విజయవంతం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎంపీపీ శెట్టి నీలవేణి కోరారు. అనంతగిరి మండల పరిషత్ కార్యాల యంలో శనివారం మండలంలోని రెండు అధికార బృందాలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ నెల 4 నుంచి మండలంలో సురక్ష గ్రామసభలు ప్రారంభమవుతాయని అప్పటిలోగా సమగ్ర సర్వే పూర్తి చేసి ప్రజలకు అవసరమైన ధృవీకరణ పత్రాలు గ్రామ సభలో పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఎంపీడీవో కుమార్ తెలిపారు. ఈ మేరకు మండల సురక్ష ప్రత్యేక అధికారిని సూర్య లక్ష్మి అధికార బృందానికి పలు సూచనలను అందజేశారు. ఈ మేరకు సచివాలయ డిడిఓ కార్యదర్శిలు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. సురక్ష కార్యక్రమం జరిగే ప్రాంతాల్లో ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేస్తామని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాంబాయి. మండల స్థాయి అధికారులు సిడిపిఓ సంతోషి కుమార్, ఏ సిడిపిఓ అచ్యుత, ఆర్ఐ లక్ష్మి కాంత్, తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో కూరగాయల మొక్కల నాటవేత

విశాలాంధ్ర - అరకులోయ : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో అంజ నాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం కూరగాయల విత్తనాల మొక్కలను నాటే కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే భరత్ కుమార్ నాయక్ మాట్లాడుతూ కళాశాల ఆవరణలో ఖాళీగా ఉన్న స్థలంలో టమాట, గోంగూర ,బెండకాయ, బీరకాయ, కొత్తిమీర ,తోటకూర తో పాటు పలు రకాల కూరగాయల విత్తనాల మొక్కలను నాటడం జరిగిందన్నారు. దీనివల్ల కళాశాల ఆవరణ కూరగాయల పంటల సాగుతో అందంగా ఉండడంతోపాటు వసతి గృహ విద్యార్థులకు, ఉపాధ్యాయ సిబ్బందికి ఉపయోగపడతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కే వద్మలత, ఎన్ఎస్ఎస్పిఓ లు పి నాగబాబు ,వై విజయలక్ష్మి ,హిందీ అధ్యాపకులు సుందరరాణి ,జువాలజీ అధ్యాపకులు పుష్పరాజు , బోటనీ అధ్యాపకులు సుజాత ,తెలుగు అధ్యాపకులు బొంతు గురవయ్య, గోపాలకృష్ణ ,కామేశ్వరరావు, అప్పారావు ,లచ్చన్న ,అధ్యాపక బృందం ,విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంవిఆర్ ఉచిత తీర్థయాత్రలకు క్యూ కడుతున్న భక్తులు

విశాలాంధ్ర - అనకాపల్లి : ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఉచిత నిత్య తీర్థ యాత్రలు జోరుగా కొనసాగుతున్నాయి. స్థానిక నర్సింగరావుపేట ఎంవీఆర్ కార్యాలయం వద్ద నుండి శనివారం ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వర రావు పచ్చ జెండా ఊపి యాత్ర బుచ్చయ్య పేట మండలం బంగారమెట్ట గ్రామం ప్రజలతో బస్సు ను ప్రారంభించారు. సింహాచలం అన్నవరం కనకమాలక్ష్మి ఆలయ దర్శనములకు భక్తులతో బయలు దేరాయి. ఈ యాత్రలో భక్తులకు ఏటువంటి అసౌకర్యం కలగకుండా ఉదయం అల్పా హారం మధ్యాహ్నం భోజనం సదుపాయం రాత్రికి అల్పారం అన్ని సదుపాయాలు కల్పించారు. ఎక్కడికి అక్కడ తాగు నీటి సదుపాయాలు కల్పిస్తూ భక్తులను దైవ దర్శనానికి తీసుకు వెళ్తున్నారు.ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా ఎం.వి.ఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ్‌లో ఘనంగా నేషనల్ డాక్టర్స్ డే

విశాలాంధ్ర - పెందుర్తి : స్థానిక ఆదర్శ్ డిగ్రీ కళాశాలలో జాతీయ వైద్యుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఎన్.ఈ. ఫ్లోరా అద్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు ప్రత్యేక ప్రదర్శ నలతో అలరించారు. ముందుగా విద్యార్థినీ యామిని ప్రారంభ గేయంతో అలరించగా తదుపరి మేఘన సుందరి, సాయి పద్మజ, ప్రేమ అంకిత సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఏ.శ్రీనివాసరావు ప్రసంగిస్తూ కరోనా ఆపద సమయంలో దేశవ్యాప్తంగా ఎంతోమంది వైద్య నిపుణలు అహర్నిశలు కష్టపడి రోగులను కాపాడారని కొనియాడారు. వారి సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపాల్ బాల్బన్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు మంజుల, గౌతం బాబు, అచ్చమ్మ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. కళాశాల సెక్రటరీ థియ ఫిలస్ విద్యార్థులు, ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు.

జగనన్న సురక్షతో మెరుగైన సేవలు : ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్

విశాలాంధ్ర - పరవాడ : ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికే సీఎం జగన్మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష పథకానికి శ్రీకారం చుట్టారని పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ అన్నారు. శనివారం పరవాడ సంతబయలు వద్ద జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సంధర్భంగా అదీప్‌రాజ్ మాట్లాడుతూ జగనన్న సురక్ష పేద ప్రజలకు రక్ష అని అన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకుని త్వరిత గతిన పరిష్కారం చూపేందుకే జగనన్న సురక్ష శిబిరాలను ప్రభుత్వం ప్రజల ముందుకు తీసుకొచ్చిందన్నారు. ప్రజలంతా ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం బ్ధిదారులకు మంజూరైన వివిధ ధృవ పత్రాలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పైల సన్యాసిరాజు, సీఈసీ సభ్యుడు పైల శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ బూన అప్పలరాజు, నాయకులు చుక్క రామునాయుడు, సిరిపురపు అప్పలనాయుడు, కొటాన రాము, కోనరామారావు, మండల ప్రత్యేకాధికారి వీరునాయుడు, ఎంపీడీవో హెమసుందరరావు, తహశీల్దారు కనకారావు, స్థానిక నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అస్థి పంజరం పై విచారణ చేపట్టాలి....

విశాలాంధ్ర - గాజువాక సిటీ : స్టీల్ ప్లాంట్ టౌన్ షిప్ టౌన్ అడ్మిన్ బిల్డింగ్ ఎదురుగా వున్న తుప్పల్లో శనివారం మగ అస్థి పంజరం, ఎముకుల తో పాటు కత్తి, బట్టలు బయటపడ్డాయి. ఈ సంఘటన స్టీల్ ప్లాంట్ టౌన్ షిప్ ప్రజలనే కాక యావత్ విశాఖ ప్రజలను తీవ్ర భయ బ్రాంతులకు గురి చేస్తున్నది. ఈ హత్య పై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విచారణ జరిపి నేరస్తులను , దీని వెనుక వున్న రాజకీయ మాఫియా ను పట్టుకోవాలని 78 వార్డు కార్పొరేటర్ బి. గంగారావు డిమెండ్ చేశారు. అలాగే హత్యకు గురయిన మనిషి వివరాలు రాబట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాను. విశాఖ నగరం హత్యలకు, నేరాలకు, భూ అరాచకాలకు, రౌడీ గ్యాంగులకు అడ్డాగా మారుతోంది. ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ లేకుండా పోతున్నది. ఇటీవల విశాఖ లో జరిగిన విశాఖ ఎం పి కుటుంబ సభ్యులు, ఆడిటర్ కిడ్నాప్ ఘటన చూశాం.ఈ రోజు స్టీల్ ప్లాంట్ టౌన్ షిప్ లో అస్థి పంజరం తో చంప బడ్డ మృత దేహం బయట వడటం చూస్తే ఎంత తీవ్ర స్థాయి లో నేర ప్రవృత్తి విశాఖలో పెరుగుతున్న దో అర్థమవుతున్నది. ఈ నే రాలు, హత్యలు, కిడ్నాప్,భూ అరాచకాలు అన్నీ రాజకీయ అండతో రాజకీయ నాయకులు బరి తెగిస్తున్నారు. కొన్ని రాజకీయ పార్టీలు ఈ హత్య నేరగాళ్లకు పెద్ద పదవులు ఇచ్చి నాయకులుగా కొనసాగిస్తున్నారు. ఇప్పటి కైన ఈ రాజకీయ మాఫియాను తొలగించి కటినంగా వ్యవహరించాలన్నారు. ఈ హత్య వెనుక వున్న రాజకీయ, భూ, రియలెస్టేట్ మాఫియాను నిగ్గు తేల్చి శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

గర్భిణీలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

డిఎంహెచ్ఓ జగదీశ్వరరావు

విశాలాంధ్ర - భీమిలి : గ్రామాలలో ఆరోగ్య సిబ్బంది గర్భిణీలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని విశాఖపట్నం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి జగదీశ్వర్ రావు ఆదేశించారు. శనివారం ఆయన తర్లువాడ, గొ ట్టిపల్లి గ్రామంలో గ్రామీణ ఆరోగ్య కేంద్రాలను సందర్శించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అమలు అవుతున్న కుటుంబ వైద్యుడు విధానంపై సమీక్ష నిర్వహించారు. ఆరోగ్య సిబ్బంది హై రిస్క్ గర్భిణీలనులను గుర్తించి వారికి మెరుగైన వైద్యం అందించేలా, దగ్గర్లోని హాస్పిటల్ తరలించాలని సూచించారు. వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని క్రమబద్ధంగా జరపాలన్నారు. ముందు గొట్టిపల్లి గ్రామంలో వ్యాధినిరోధక టీకాల కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఎంఎల్‌హెచ్ పి,ఏఎన్ఎం వారికి సూచనలు సలహాలు ఇచ్చారు. సిబ్బందికి జాతీయా ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. వీరితోపాటు డిపిఎమ్ఓ డాక్టర్ రామ్ రెడ్డి, ఈవో బి.నాగభూషణం. ఈ కార్యక్రమంలో డాక్టర్ షహనాజ్ సాదియా, ఎం ఎల్ హెచ్ పి లు మానస, స్వర్ణలత, ఆరోగ్య కార్యకర్త భవాని, ఆశా కార్యకర్తలు రమాదేవి, సూర్యం, 104 సిబ్బంది జ్ఞానేశ్వర్, పైలెట్ భాస్కర్‌రావు, ప్రజలు పాల్గొన్నారు.

మెరిట్ విద్యార్థికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - కూర్మన్న పాలెం : పదో తరగతిలో మంచి మార్కులు తెచ్చుకొని పేద కుటుంబంకి చెందిన కే. రమ్య కి స్పందన ఫౌండేషన్ వారు ఆర్థిక సహాయం చేశారు. గాజువాక నియోజక వర్గం జీవీఎంసీ 87 వార్డు వడ్లపూడి నిర్వాశిత కాలనీకి చెందిన రమ్య కి స్థానిక కార్పొరేటర్ బొండా జగ న్నాథం (జగన్) ముఖ్య అతిథిగా స్పందన ఫౌండేషన్ సభ్యులు బుచ్చిరాజు ఆయన సొంత నిధులు కే.రమ్య కి 10 వేలు చెక్ అందజేశారు. ఈ కార్యక్రమం లో టీడీపీ వార్డు అధ్యక్షులు రాజన్ రాజు, శ్రీనివాస్ రాజు, సత్తిబాబు, భాగ్యలక్ష్మి, పైడిరాజు పాల్గొన్నారు.

నేటి గిరి ప్రదక్షిణకు ఏర్పాట్లు పూర్తి

నగర మేయర్, జీవీఎంసీ కమిషనర్ తనిఖీలు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : నేడు జరగనున్న శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి గిరి ప్రదక్షిణ కొరకు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. శనివారం ఉదయం జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మతో కలిసి లుంబిని పార్క్, వెంకోజీ పాలెం, మాధవధార, మురళి నగర్, ఎన్ఎస్‌టిఎల్ రోడ్, పాత గోశాల, సింహాచలం, అడవి వరం, పెదగదిలి హనుమంతువాక విశాలాక్షి నగర్ లుంబిని పార్క్ వరకు పర్యటించారు. వారిద్దరూ మాట్లాడుతూ గిరి ప్రదక్షిణకు వచ్చే భక్తులకు ఎటు వంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. లుంబిని పార్క్ వద్ద స్నానం చేసేందుకు ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు కొన్ని సూచనలు చేశారు. భక్తులకు తాగునీరు, వైద్య శిబిరాలు, మరుగుదొడ్లు, డస్ట్ బిన్ లు దారి పొడుగునా విద్యుత్ దీపములు ఏర్పాటు చేశామన్నారు. గిరి ప్రదక్షిణ జరుగు సమయంలో వాహనాలు అనుమతి లేనందున ముందస్తుగా అవసరమయ్యే వస్తువులన్నీ తెచ్చుకోవాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 100 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. రద్దీ ఉన్న ప్రాంతాలను గుర్తించి రద్దీ నియంత్రణకు ఏర్పాట్లు చేసామన్నారు. రాత్రి పూట నడిచే భక్తుల మార్గంలో ఫ్లడ్ లైట్ ఏర్పాట్లు చేయడం జరిగింది అన్నారు. త్రాగు నీటి కొరకు నీలం రంగు, వైద్య శిబిరం కొరకు ఎరుపు రంగు, డస్ట్ బిన్ కొరకు పచ్చ రంగు, మరుగుదొడ్ల కొరకు తెలుపు రంగుల సూచిక బోర్డులను 10 అడుగుల ఎత్తులో ఏర్పాటు చేశామన్నారు. ఈ సూచక బోర్డుల ఆధారంగా గిరి ప్రదక్షిణకు వచ్చే భక్తులు గమనించాలని తెలియ జేశారు. స్వచ్ఛంద సంస్థలు భక్తులకు అందించే ప్రసాదాలను ఆకులు లేదా కాగితపు పేపర్లో అందిం చాలని తెలియజేశామన్నారు. ఎన్జీవోస్, ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ మొదలైన వారు వాలంటీర్లుగా సేవలం దించేందుకు ముందుకొచ్చారని మేయర్ తెలిపారు. ఇప్పటికే పాడైన రోడ్లను పూర్తిస్థాయిలో వేయడం జరుగుతుందని భక్తుల కాళ్ళకు పిక్కల గుచ్చుకోకుండా శుభ్రం చేస్తున్నామని మేయర్ తెలిపారు.ఈ పర్యటనలో అదనవ కమిషనర్లు డాక్టర్ వై. శ్రీనివాస రావు, డాక్టర్ వి. సన్యాసిరావు, ప్రధాన ఇంజనీరు రవి కృష్ణంరాజు, పట్టణ ప్రణాళిక అధికారి సునీత, డిడిహెచ్ దామోదరావు, ప్రధాన వైద్యాధికారి నరేష్ కుమార్, పర్యవేక్షక ఇంజనీర్లు, జోనల్ కమిషనర్లు, ఏఎంఓహెచ్‌లు పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్స్ డే

విశాలాంధ్ర - నక్కపల్లి : మండలంలో శనివారం డాక్టర్ డే సందర్భంగా వేంపాడు గ్రామానికి చెందిన డాక్టర్ అయినంపూడి నారాయణమూర్తి రాజు (రవి) ప్రైమరీ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్, అమ్మా సూపర్ స్పెషాలిటి హాస్పటల్ వారి సౌజన్యంతో చిత్తూరు జిల్లా మదనపల్లిలో డాక్టర్ రవికి బెంగుళూరు మణిపాల్ కార్డియాకి సర్జన్ డాక్టర్ యం.సి.సతీష్, అమ్మా సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ వైద్యులు డాక్టర్ ఇ.అంకిత రెడ్డి, డాక్టర్ జాన్ ఆద్వర్యంలో డాక్టర్ రవికి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత రవికి చినదొడ్డిగల్లు గ్రంధాయాధికారి కె.జనార్ధన్ అభినందించారు.

ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ ఇన్వెస్టిచర్ వేడుక

విశాలాంధ్ర - తగరపువలస : ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ విశాఖపట్నం 2023 24 అకాడమిక్ శాసన కోసం ఇటీవల తన అత్యంత ఇన్వెస్టిచర్ వేడుకను నిర్వహించింది. నాయకత్వ స్థానాలను సేకరించినందున ఇది దాని విద్యార్థుల ప్రయాణంలో ఒక ముఖ్యమైన క్షణాన్ని గుర్తించింది గర్వము మరియు సంకల్పంతో నిండిన వేడుక ప్రతి విద్యార్థి భవిష్యత్తును రూపొందించడానికి సిద్ధంగా ఉంది వారి వారి పాత్రల కు ప్రత్యేకగా బ్యాడ్జీలతో కొత్తగా నియమితులైన విద్యార్థిమండలి సభ్యుల గర్వము మరియు నిబద్ధత యొక్క భావాన్ని వెదజల్లుతూ ఉన్నతంగా నిలిచారు. ఇన్వెస్ట్ చర్ వేడుక అనేది శాశ్వత ప్రభావాన్ని చూపే అసాధారణ నాయకులని పోషించడంలో ఓక్రిడ్జ్ యొక్క నమ్మకాన్ని గుర్తుచేస్తుంది ప్రిన్సిపాల్ శ్రీమతి శైలా భూమిడిపాటి కొత్తగా ఎన్నుకోబడిన ఫ్రీ ఫ్యాక్టోరియల్ బాడీకి తన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. మరియు రేపటి అద్భుతమైన నాయకులను సృష్టించేందుకు పాఠశాల యొక్క నిబద్ధతను నొక్కి చెప్పారు. ఓక్రిడ్జ లో నిక్షిప్తమైన విలువలను పటిష్టం చేస్తూ విద్యార్థులు తమ విధులను బాధితులను సిద్ధ శుద్ధితో నిజాయితీతో నిర్వహించాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా పిల్లల తల్లిదండ్రులు గర్వంగా మురిసిపోయారు కొత్తగా ఎన్నికైన బోర్డు సభ్యులు ఆనందంతో నిండిపోయారు మరియు తమ సామర్థ్యానికి తగ్గట్టుగా తమ ప్రియమైన సంస్థకు సేవ చేసేందుకు తమకు తాము అంకితం చేసుకున్నారు.

ఘనంగా రమణారావు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - కశింకోట : మండలంలోని అచ్చేర్ల గ్రామ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు నైనంశెట్టి రమణారావు పుట్టినరోజు రోజు వేడుకలు తాళ్లపాలెం తెలుగు దేశం పార్టీ కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల టీడీపీ అధ్యక్షులు కాయల మురళీధర్. జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఉగ్గిని రమణమూర్తి, తాళ్లపాలెం టీడీపీ అధ్యక్షులు ఉల్లింగల రమేష్ ముందుగా శాలువా తో సత్కారించి పూలమాల వేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు. రమణ మూర్తి. మురళీధర్ మాట్లాడుతూ, మంచివ్యక్తి. సేవాదృక్పదం గల వ్యక్తి అనుక్షణం తెలుగు దేశం పార్టీ కోసం పనిచేసే టీడీపీ అభిమాని అయన రమణారావు ఇలాంటి పుట్టినరోజు మరెన్నో జరుపుకోవాలని అన్నారు. ఈ కార్య క్రమంలో మాజీ సర్పంచ్‌లు కర్రి దుర్గునాయుడు. పచ్చికోర విజయ్. కుంద్రపు అక్కునాయుడు. ద్వారపూరెడ్డి సత్తిబాబు కశింకోట మండల తెలుగు దేశం పార్టీ అధికార ప్రతినిధి, గంటా యువసేన కన్వీనర్ జెర్రిపోతుల నూకునాయుడు. మాజీ డీసీసీబీ డైరెక్టర్ ఆంద్ర ప్రసాద్, కరణం గోవింద.రెడ్డి సూరిబాబు. హనుమంతు సత్తిబాబు. దుద్దెటి శ్రీను. సారిపల్లి నానీబాబు. అనాల తాతయ్య నాయుడు. కోన రమణ.ఎస్ ఎం.నాయుడు. అల్లు సాయి. కడింశెట్టి ప్రసాద్. యర్రంశెట్టి రవి నిమ్మదల సూరప్పలరాజు, ఆంద్ర శ్రీను. మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు యూత్ సభ్యులు పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియ జేసారు. మాజీ మంత్రివర్యులు విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసన సభ్యులు గంటా శ్రీనివాసురావు, మాజీ శాసన సభ్యులు అనకాపల్లి తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ పీలా గోవింద సత్య నారాయణ. మాజీ ఎమ్మెల్సి అనకాపల్లి పార్లమెంట్ తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ బుద్ధా నాగ జగదీష్. స్టేట్ బిసి సెల్ అధ్యక్షులు మళ్ల సురేంద్ర, ఫోన్ చేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియ జేసారు.

ఈ నెల 22న ప్రత్యేక లోక్ అదాలత్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : మోటారు ప్రమా దాలు, భూసేకరణకు సంబంధించిన కేసులు తక్షణ పరిష్కారం కొరకు ప్రత్యేక లోక్ అదాలత్ ఈనెల 22 న జిల్లాలో నిర్వహిస్తున్నట్లు ఎమ్.వి.శేషమ్మ , సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పేర్కొన్నారు. శనివారం ఉదయం రెవెన్యూ, పోలీస్, బీమా కంపెనీలు, మెడికల్, రోడ్లు, రవాణా శాఖల అధికారులతో మోటార్ యాక్సిడెంట్ భూసేకరణ కేసులకు ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహణ కోసం జిల్లా కోర్టు సమదాయంలోని న్యాయ సేవాసదన్ లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్.వి.శేషమ్మ, సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ కక్షిదారులు రాజీ పడే కేసులను లోక్‌అదాలత్‌లో పరిష్కరించుకోవాలని, లోక్ అదాలత్‌లో ఇచ్చే తీర్పు తుదితీర్పుగ. ఉంటుందని అన్నారు. విశాఖపట్నం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 22 న జిల్లాలోని అన్ని జిల్లా కోర్టులు మరియు సివిల్ జడ్జి కోర్టులలో ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించ బడునని, ఈ ప్రత్యేక లోక్ అదాలత్‌లో న్యాయ స్థానాలలో ఉన్న మోటార్ ప్రమాదాల కేసులు, భూసేకరణనకు సంబందించిన కేసులు పరిష్కరించుకోవచ్చు అని తెలిపారు. న్యాయ స్థానాలలో ఉన్న మోటార్ ప్రమాదాల కేసులు, భూసేకరణను కు సంబందించిన కేసులు రాజీ చేసుకుని పరిష్కరించు కోవాలని, కేసులకు అవసరమైన, న్యాయపరమైన సలహాలు ఏమైనా అవసరమైతే జిల్లా న్యాయసేవాధికార సంస్థ కక్షి దారులకు పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కేసులు పరిష్కరించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ వెంకటేశ్వర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ల్యాండ్ ఎక్విసిషన్), డిఆర్‌ఓ అనకాపల్లి పి.వెంకటరమణ, ఇంచార్జ్ డిటిసి వి. జయ ప్రకాష్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్, (ఏఎస్ఆర్‌జిల్లా), ఎఎస్‌పి బిఎస్ఎన్ రావు, బీమా సంస్థ అధికారులు, స్టాండింగ్ కమిటీ కౌన్సిల్ మెంబర్లు, న్యాయశాఖ అధికారులు, ఆర్టీసీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సాహితీ ఫార్మా ప్రమాదంపై సమగ్ర విచారణ చేయాలి

విశాలాంధ్ర - పరవాడ : అచ్చుతాపురం సాహితీ ఫార్మాలో ప్రమాదంపై సమగ్ర విచారణ చేయాలని ఫార్మసిటీలో శనివారం సీఐటీయు ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సంధర్భంగా ఫార్మాసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ సాహితీ ఫార్మాలో శుక్రవారం జరిగిన ప్రమాదం భద్రత ప్రమాణాల డొల్లతనాన్ని బయటపెట్టిందన్నారు. ఈ ప్రమదంపై సమగ్ర విచారణ చేసి యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భద్రత ప్రమాణాలు పాటించకుండా కంపెనీ యాజమాన్యాలు కార్మికుల రక్షణను గాలికి వదిలేస్తున్నాయని ఆరోపించారు. మృతి చెందిన కార్మిక కుటుంబాలకు కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించి, గాయపడ్డ కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అండదండలతోనే కంపెనీ యాజమాన్యాలు భద్రతను గాలికొదిలేస్తున్నాయన్నారు. ఫార్మా పరిశ్రమంలో సేఫ్టీ ఆడిట్ నిర్వహించక పోవడం వల్లనే తరచూ ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని పేర్కొన్నారు. మంత్రి గుడివాడ అమర్నాథ్ బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారని, ప్రభుత్వం నుండి రూ.25 లక్షలు చెల్లిస్తున్నట్లు ప్రకటించడమే తప్ప ఏమీ జరగలేదన్నారు. గతంలోనూ పరవాడ ఫార్మాసిటీలోని సాయినాథ్ తదితర కంపెనీల్లో ప్రమాదాలు జరిగినప్పుడు కూడా రూ.25లక్షలు ప్రభుత్వం చెల్లిస్తున్నట్లు ప్రకటించి కంపెనీల నుంచే చెల్లించారు తప్పితే ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి ఇవ్వలేదని చెప్పారు. ప్రమాదాలు జరిగినప్పుడల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు హడావిడి చేయడం తప్ప తర్వాత కంపెనీల్లో జరుగుతున్న భద్రత గురించి అస్సలు పట్టించుకోలేదని మండిపడ్డారు. ఇప్పటికైనా సాహితీ ఫార్మా ప్రమాదంపై సమగ్ర విచారణ చేయాలని డిమాండ్ చేసారు. నాయకులు వివి శ్రీనివాసరావు, గుమ్మాల సింహాచలం, ప్రసాద్, బి లోవరాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

లోకుల గాంధీ చిరస్మరణీయుడు

కొయ్యూరు సీఐ స్వామినాయుడు

విశాలాంధ్ర - కొయ్యూరు : యువ నేత విద్యావేత్త స్వర్గీయ లోకుల గాంధీ ఎప్పటికీ చిరస్మరణీయుడేనని కొయ్యూరు సీఐ స్వామినాయుడు కొనియాడారు. స్వర్గీయ లోకుల గాంధీ జయంతిని సందర్భంగా మండలంలోని శరభన్నపాలెం గ్రామంలో ది తోడు లోకుల గాంధీ ట్రస్ట్, గాంధీ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పలువురు పేదలకు దుస్తులతో పాటు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐ స్వామినాయుడు మాట్లాడుతూ గాంధీ గిరిజన ప్రాంత ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. వైసిపి యువనేత గొడ్డేటి మహేష్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పుట్టి ఉన్నత శిఖరాలను అధిరోహించిన వ్యక్తి గాంధీ అని ఆయన మన ప్రాంతం వాడు కావడం మనందరికీ గర్వకారణమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ రమేష్ కార్యదర్శి మురళి కృష్ణ ట్రస్ట్ గౌరవాధ్యక్షులు లోకుల కిరణ్ ఎంపీటీసీ సోమగాంధీ, ఉజ్వల మల్టీ రీఛార్జ్ అధినేత గౌరీ నాయుడు బిజెపి నేతలు అప్పలరాజు చంద్రరావు రాజు తదితర పలువురు పాల్గొన్నారు.

విద్యార్థి దశ భవిష్యత్తులో ఎంతో విలువైనది

రాజేష్ నాయక్

విశాలాంధ్ర - దుంబ్రిగూడ : విద్యార్థి దశ భవిష్యత్తు ఎంతో విలువైనదని, భవిష్యత్తుపై దృష్టి సారిస్తూ బాధ్యతగా విద్యనభ్యసించవలసిన అవశ్యకత ఉండాలని మానవ హక్కుల నేర నిరోధక సంఘం జాతీయ అధ్యక్షులు బి. రాజేష్ నాయక్ గిరి విద్యా ర్థులకు సూచించారు. మండల కేంద్రంలో గల కేజీబీ వి పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినులకు భవిష్యత్తు ప్రణాళికపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ తల్లిదండ్రులు వారి వృత్తి ధర్మం ఎంత దారిద్య రేఖ దివానున్న తమ పిల్లలు ఉన్నత స్థాయిలో ఉండాలనే ఆకాంక్ష తల్లి దండ్రులది. వారి ఆలోచనలను దృష్టిలో పెట్టుకొని విద్యార్థి దశ నుండే భవిష్యత్తుపై క్రమశిక్షణగా మెలిగే విధంగా మేస్‌లు కోవాలన్నారు అన్నారు. తద్వారే తల్లిదండ్రులకు విద్యాబోధన అందించిన ఉపాధ్యాయులకు మనం గౌరవించినట్లు నని ఆయన హిత బోధించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మానవ హక్కుల నేర నిరోధక సంఘం ఏజెన్సీ మహిళా అధ్యక్షురాలు కే . కృష్ణకుమారి. ఈస్ట్ గోదావరి జిల్లా అధ్యక్షులు కే జాన్ వెస్లీ పాఠశాల స్పెషల్ అధికారిని సుజాత సిబ్బంద తదితరులు పాల్గొన్నారు.

బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

విశాలాంధ్ర - హుకుంపేట : మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ కార్యక్ర మం నిర్వహించారు. ఈకార్యక్రమా నికి ముఖ్య అతిథిగాబహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధానకార్య దర్శి మరియు మాజీ ఎమ్మెల్యే లకే.రాజారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి జిల్లాలో గిరిజన రైతులు పండించేపంటలకు ప్రభుత్వం కనీస మద్దతుధర నిర్ణయించి గిట్టు బాటు ధర కల్పించాలని అన్నారు.జి.సి.సి. మరియు ఇతర ప్రభుత్వ సంస్థలతో గిరిజనులు పండించే పంటలు, అటవీ ఉత్పత్తులను కొనుగోలు చేయాలని ఏజన్సీలో పోటీ మార్కె ట్ వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు. మారుమూల గ్రామాలలో త్రాగునీరు, సాగునీరు సదుపాయం అందిం చుటకు తక్షణమే నిధులు మంజూ రు చేయాలని ఆయన కోరారు.మా గిరిజన ప్రాంతం నుండి 6 మంది ఎమ్మెల్యేలు ఒక ఎంపిని, గెలిపించి అభిమానం చాటు కున్నారు.ఇందు కేనా జగనన్న బోయ వాల్మీకులను, బెంతో ఒరియాలను గిరిజన తెగలో కలపమనీ అసంబ్లీలో తీర్మాణం చేశారని ఆయన మండిపడ్డారు. బోయవాల్మీకులు, బెంతు ఒరియా లను గిరిజన తెగల్లో చేర్చాలనే ప్రభు త్వ నిర్ణయం వెంటనే ఉపసంహరిం చుకోవాలన్నారు. యస్.టి. సబ్ ప్లాన్ నిధులు 4 సం"ల కాలంలో ఎంత విడుదల చేశారు. వాటిని ఆ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలకు ఎక్కడ పనికి ఎంత ఖర్చు పెట్టారో శ్వేత పత్రం విడుదల చేయాలనీ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. 5 వ షెడ్యూల్డ్ ప్రాంతంలో గిరిజనులకు మాత్రమే ఉద్యోగాలిచ్చే జి.ఒ.నెం.3 కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాల నిర్లక్ష్యం వలన గాలిలో కలిసి పోయింద న్నారు. రద్దుచేసిన జి.ఓ.నెం. 3 ను తిరిగి కొనసాగించుటకు కేంద్ర ప్రభు త్వం పార్లమెంట్లో చట్టం చేయాలి ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రభు త్వంపై ఒత్తిడి తీసుకెళ్లాలి అన్నారు. 1/70 చట్టం అమలుకు ప్రభుత్వం అధికారులతో అమలు జరిపించేలా చూడాలన్నరు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సిరగం దేముళ్ళు నాయుడు, అరుకు అసెంబ్లీ ట్రెజరర్ కోర్ర రాజుబాబు, ప్రధాన కార్యదర్శి మహాదేవ్, మండల అధ్యక్షులు పూజారి రాంబాబు, దుంబ్రిగూడ మండల అధ్యక్షులు రఘునాథ్, మండల ఉపాధ్యక్షులు మత్యరాజు, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బొడ్డేడకు ఘన స్వాగత సన్నాహాలు

విశాలాంధ్ర - మునగపాక : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షునిగా ఎన్నికై అనకాపల్లి వస్తున్న బొడ్డేడ ప్రసాద్ కు స్వాగతం పలికేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి రావాలని మండల అధ్యక్షుడు ఆడారి గణపతి అచ్చియ్య నాయుడు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన మునగపాక మేజర్ పంచాయతీలో శనివారం నిర్వహించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. నేడు జిల్లా వైసీపీ అధ్యక్షులుగా నియమించబడిన బొడ్డేటి ప్రసాద్ కి ఘన స్వాగతం పలకడానికి మండలంలో ఉన్న సర్పంచులు ,ఎంపీటీసీలు, వైసీపీ అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొవాలని పిలుపునిచ్చారు. రైల్వే స్టేషన్ నుంచి నెహ్రూ చెక్కు మీదుగా భారీ స్థాయిలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి అందరూ పాల్గొని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల లో ఉన్న వైసీపీ నాయకులు సర్పంచులు పాల్గొన్నారు

6 కిలోల గంజాయి స్వాధీనం

విశాలాంధ్ర - చీడికాడ : ఆరుకిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని ఆరుగురు నిందుతులను అరెస్ట్ చేసామని యస్ ఐ పి రామారావు అన్నారు ఆయన అందించిన వివరాలు ప్రకారం ముందుగా అందిన సమాచారం మేరకు వాహనాలు తనిఖీ చేస్తుండగా మండలంలోని అప్పలరాజు పురం గ్రామ సమీపంలో వాహన తనిఖీలో భాగంగా అనుమానస్పద వ్యక్తుల లగేజీ బ్యాగులు తనిఖీ చేయగా విజయ రామ రాజు పేటకు అక్రమంగా రవాణా చేస్తున్న ఆరు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని తమిళనాడుకు చెందిన ఐదుగురిని పెదబైలు గ్రామానికి చెందిన ఒకరిని ఆరెస్ట్ చేసామన్నారు వారిపై కేసు నమోదుచేశామన్నారు అలాగే కోణం చెక్ పోస్ట్ వద్ద అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని తొమ్మిది బీర్ బాటిల్ లు సీజ్ చేసి కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించమన్నారు

జనసేన ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర - చీడికాడ : మాడుగుల నియోజవర్గం చీడికాడ మండలం కోణం పంచాయితీ కోణం మరియు గుడివాడ గ్రామం లో మండుటెండలో పని చేస్తున్న ఉపాధి హామీ పని వారికి జనసేన నాయ కులు జివి.మూర్తి సహకారంతో చీడికాడ జనసేన పార్టీ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. తదుపరి చుట్టుపక్కల ఉన్న గిరిజన గ్రామాల్లో తిరిగి వారికున్న సమస్యలు తెలుసుకుని కళ్యాణ్ గారు చేపడుతున్న వారాహి యాత్రలో భాగంగా నిర్వహించే జనవానీ కార్యక్రమంలో ఈ సమస్యలన్నీ కళ్యాణ్ గారి దృష్టికి చేరవేస్తామని తెలియజేస్తు రాబోయే రోజుల్లో ఎటువంటి అవినీతి ఆరోపణలు లేని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారిని ముఖ్య మంత్రిని చేయడం కోసం జనసేన పార్టీకి ఒక అవకాశం ఇవ్వాల్సిందిగా కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో గుమ్మిడి సంతోష్, మజ్జి కృష్ణ, మురిగిటి అప్పారావు, ప్రసాద్, స్వామి, రాజు, రాకేష్, శ్యామ్‌తో పాటు కోణం మరియు చీడికాడ మండల జనసైనికులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష ప్రారంభం

విశాలాంధ్ర - పాయకరావుపేట : నెలరోజులపాటు జరిగే జగనన్న సురక్ష కార్యక్రమం పాయకరావుపేట మండలంలో శనివారం ప్రారంభ మైంది. మొదటి రోజు పట్టణంలోని సచివాలయం -1, మండలంలోని పీఎల్‌పురం గ్రామంలో జగనన్న సురక్ష కార్య క్రమాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా పాయకరావుపేట సచివాలయంలో 304 సర్వీసులకు, పీఎల్‌పురం గ్రామంలో 98 సర్వీసులుకు గాను ముందుగానే ధరఖా స్తులు స్వీకరించారు. ఇందులో పాయకరావుపేటలో 294 కుల, ఆదాయ దృవ పత్రాలు, పీఎల్‌పురం గ్రామంలో 39 కుల, ఆదాయ దృవ పత్రాలు పంపిణీ చేశారు. పాయకరావుపేట పంచాయతీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రత్యేక అధికారి లచ్చన్న, తహశీల్దార్ జైప్రకాష్, సర్పంచ్ గారా ఉషశ్రీ, ఇన్‌ఛార్జి ఈఓపీఆర్‌డి వై.సత్యనారాయణ, వైసీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా, జగతా శ్రీను, వార్డు సభ్యులు ఎంఎస్ఎన్ మూర్తి, దాసరి శ్రీను, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పీఎల్‌పురం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ వడాల సోమన్నదొర, ఎంపీడీఓ సాంబశివరావు, డిప్యూటీ తహశీల్దార్ కె.నూకరాజు, ఎంపీటీసీ నాగం వెంకటరత్నం, పంచాయతీ కార్యదర్శి బిఎబిఎల్ మూర్తి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

శిధిలావస్థలో ఇరగాయి పాఠశాల భవనం

బిక్కుబిక్కుమంటు చదువుతున్న విద్యార్థులు

పట్టించుకోని అధికారులు ప్రజా ప్రతినిధులు

విశాలాంధ్ర - అరకులోయ : మండలంలోని ఇరగాయి పాఠశాల భవనం పూర్తిగా శిధిలావస్థలు చేరి ప్రమాదకరంగా దర్శన మిస్తుంది. శిధిలా వస్థలో చేరి ఏ సమయంలో కూలిపోతుందోనన్న భయంతో అక్కడి విద్యా ర్థులు బిక్కు బిక్కుమంటు చదువులు కొనసాగి స్తున్నారు. శిధిలావస్థలో చేరి సుమారు మూడేళ్లు గడుస్తున్న ఇప్పటికీ అధికారులు మరమ్మత్తు పనులు చేయక పోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు. ఆ పాఠశాలలో సుమారు 30 మంది విద్యార్థులు వర్షాకాలంలో వర్షపు నీరు తరగతి గదిలోపల కారుతుండడంతో విద్యార్థులు పలు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై పలుమార్లు సంబంధిత ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆ గ్రామస్తులు వాపోతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి శిధిలావస్థలో ఉన్న పాఠశాల భవనం మరమ్మత్తు చేపట్టాలని ఆ గ్రామస్తులు, విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఐటీడీఏ పీవో

విశాలాంధ్ర - రంపచోడవరం : ఏజెన్సీలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలలో చదువు తున్న విద్యార్థులకు ప్రతిరోజు మెనూ ప్రకారం ఆహార పదార్థాలు పెట్టాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం రంపచోడ వరం మండలం బూసిగూడెం బాలికల ఆశ్రమ పాఠశాలను ప్రాజెక్ట్ అధికారి అకస్మికంగా పర్యటించి పరిశీలించారు. ముందుగా నిత్యవసర వస్తువులకు సంబంధించిన స్టోర్ రూమును. వంటశాలను. రికార్డులను. విద్యార్థులకు ఏవిధంగా విద్యను బోధించుచున్నది క్లాస్ రూమ్లను పరిశీలించారు. ఈ ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధన ప్రకారము ప్రతిరోజు విద్యార్థులకు మెను ప్రకారం తాజాగా ఎప్పటికప్పుడు వేడి ఆహార పదార్థాలు విద్యార్థులకు పెట్టాలని ఆయన అన్నారు. కూరగాయలు వారానికి రెండుసార్లు తాజాగలవి వెండర్లు ఏ రోజులలో సరఫరా చేయుచున్నది ప్రాజెక్ట్ అధికారి పరిశీలించి ఆరా తీశారు . వారానికి రెండు రోజులు కోడి మాంసం ఏ విధంగా వెండర్లు సరఫరా చేయుచున్నది ఆయన ఆరా తీశారు. అదేవిధంగా వంటసాలను పరిశీలించి ప్రతిరోజు ఎంతమంది విద్యార్థులకు ఆహార పదార్థాలు తయారు చేయు చున్నది ఆయన ఆరా తీశారు. అదే విధంగా అన్ని క్లాస్ రూములకు ప్రాజెక్ట్ అధికారి పరిశీలించి ఉపాధ్యాయులు ఏవిధంగా విద్యార్థులకు పాఠాలు చెపుతున్నది ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు అర్థమవుతున్నది లేనిది ప్రాజెక్ట్ అధికారి ఆరా తీశారు అదేవిధంగా విద్యార్థులకు ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు ఒకటికి రెండుసార్లు అర్థమయ్యే వరకు పాఠాలు చెప్పాలని ఉపాధ్యాయులను ప్రాజెక్ట్ అధికారి ఆదేశించారు.. ఈ ఆశ్రమ పాఠశాల చుట్టుప్రక్కల చెత్త చెదారం లేకుండా ఎప్పటికప్పుడు పారిశుధ్యంగా ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అదేవిధంగా మురుగునీరు నిల్వ లేకుండా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో ప్రాజెక్ట్ అధికారి సహపంక్తి భోజనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామారావు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పధకాలతో గిరిజన పేద ప్రజలకు ఎంతో మేలు : ఎమ్మెల్యే ఫాల్గుణ

విశాలాంధ్ర - హుకుంపేట : రాష్ట్రా వ్యాప్తంగా సిఎం జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పధకాలతో గిరిజన పేద ప్రజలకు ఎంతో మేలు జరిగిందని అరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు.శనివారం మండ లంలోని భీమవరం పంచాయితీ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గంగరాజు పుట్టు, బయలువీది, గుమ్మడి గందు వా గ్రామల్లో ఆయన సందర్శించా రు.ఈనేపధ్యంలో ఆయ గ్రామల్లో 189 గడపలకు వెల్లి సంక్షేమ పథకా లపై ఆరా తీశారు. ప్రభుత్వం నుంచి అన్ని పధకాలు తమకు వస్తుందని, అందరు ఆనందంగా ఉన్నామని గిరిజనులు విన్నవించారు. గ్రామస్తు లు తమ గ్రామల్లో సీసీ రోడ్డు, డ్రైనే జీలు లేక ఇబ్బందులు పడుతున్నా మని సమస్యలు పరిస్కారిం లని విన్నవించారు. ఎమ్మెల్యే స్పందించి కొద్ది రోజుల్లో గ్రామాలకు మౌళిక సదుపాయలు కల్పిస్తామని హామి ఇచ్చారు. అనంతరం ఆయ గ్రామాలకు చెందిన వృద్దులకు, వికలాంగులకు పించను పంపిణి చేశారు.ఈకార్య క్రమంలో జడ్పిటీసీ రేగం మత్య లింగం, జేసీయస్ మండల ఇంచార్జీ కిల్లో రాకమృష్ణా, మండల అధ్యాక్షు దు గెమ్మెలి కొండబాబు, స్థానిక సర్పంచ్ నైని సన్నిబా బు,స్థానిక ఎంపిటీసీ నైని జరని, సర్పంచ్లు సమిడ వెంకటపూర్ణిమ, నాయకులు మురళి, సుబ్బా రావు,బూషణ్, కే.చిన్నబి, అనిల్, సచివలయ కన్వినార్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

తెదేపాను అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పని చేయాలి

మండల అధ్యక్షుడు పూర్ణచంద్రరావు

విశాలాంధ్ర - చింతపల్లి : రాబోవు ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకు రావడమే లక్ష్యంగా ఓటర్ వెరిఫికేషన్ నిర్వహించడం జరుగుతుందని తెదేపా మండల అధ్యక్షుడు కిలో పూర్ణ చంద్రరావు అన్నారు. శనివారం చౌదుపల్లి పంచాయతీ కేంద్రంలో ఓటర్ వెరిఫికేషన్, చవటపాడు, పశువుల బంధ, గాడిదల మెట్ట, సొమర వీధి, చెరువీధి 143, 144 బూత్ వెరిఫికేషన్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా నియంతృత్వ పాలనకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని వైకాపాశ్రేణులు అధికారులతో తెదేపా కార్యకర్తల ఓట్లు తొలగించేందుకు కుటిల ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఇప్పటి నుంచే ఓటర్ వెరిఫికేషన్ చేసుకుని తెదేపా అధికారమే లక్ష్యంగా ఓట్లను తొలగింపు కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత తెదేపా శ్రేణులపై ఉందన్నారు. గ్రామ అధ్యక్షుల ద్వారానే గాక, క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిలు, సేవా మిత్రలు బూత్ ఇన్చార్జులు కృషి చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంటు బీసీ సెల్ ఉపాధ్యక్షులులక్కోజు నాగ భూషణం, క్లస్టర్ వంతల భీమన్న, గొల్లూరి మంగు గ్రామ కమిటీ అధ్యక్షురాలు కోరాబు స్వర్ణ, టీడిపి కార్యకర్త కొర్ర మధు, బూత్ కన్వీనర్ కొర్ర కృష్ణ, సేవా మిత్రా కిల్లో ప్రసాద్ పాల్గొన్నారు.

సింహాద్రి ఎన్టీపీసీలో జాతీయ వైద్యుల దినోత్సవం

విశాలాంధ్ర - పరవాడ : సింహాద్రి ఎన్టీపీసీ జీవన్‌రేఖ ఆస్పత్రిలో జాతీయ వైద్యుల దినోత్సవంను శనివారం ఘనంగా నిర్వహించారు. సింహాద్రి ప్రాజెక్టు హెడ్ సంజయ్ కుమార్ సిన్హా ముఖ్య అతిథిగా పాల్గొని టెలీ మెడిసిన్ యూనిట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యుల నిస్వార్థ సేవలను కొనియాడారు. ఆరోగ్య సేవలు అందించడంలో వైద్యులు ఎదుర్కొంటున్న రోజువారీ సవాల్‌ని గుర్తు చేస్తూ వైద్యాధికారులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఏకే దాస్‌మహాపాత్ర జాతీయ వైద్యుల దినోత్సవం యొక్క ప్రాముఖ్యత, ప్రపంచంలో నేటి వైద్య విజ్ఞాన టెలిమెడిసిన్ పాత్ర గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సీపీజీ3 సీజీఎం ఎస్ గోవిందరాజన్, ఓఅండ్ఎం జీఎం డీపీ పాత్ర, సీఅండ్ఎం జీఎం ఆర్ఆర్ పరిదా, హెచ్ఆర్ హెడ్ రూమాడిశర్మ, సీఐఎస్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ కె.వి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష' పథకంతో సకల సమస్యలు పరిస్కారం

విశాలాంధ్ర - హుకుంపేట : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పధకంతో సకల సమస్యలు పరిస్కారమవుతుందని, దీంతో పేద ప్రజలకు మేలు జరుగు తుందని అరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు.శనివారం మండ లంలోని బాకురు, రాప సచివాలయ కేంద్రాల్లో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన జేసీ శివశ్రీనివాస్ కలిసి సురక్ష కార్యక్ర మాన్ని ప్రారంబించారు. ఈనేపధ్యం లో రెండు సచివాలయ కేంద్రాల్లో గత నెల 24 నుంచి 30వరకు జరి గిన సర్వేల్లో వచ్చిన దృవపత్రాలు, రేషన్ కార్డుల తదితర సస్యలను 1410 దృవపత్రాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు రాష్ట్రా వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పధకాలు అందించటంలో దేశంలో మొదటిస్థానం ఉందని, పథకాలు అందించినప్పటికి కొన్ని సమస్యల వలన అర్హులైనవారికి పధకాలు అం దటం లేదని అందరికి అందాలన్న ఆలోచనతో ఈ సురక్ష పథకం ఏర్పా టు చేయడం జరిగిందన్నారు. ఈ పథకం ద్వారా అందరికి పథకాలు అందడమే కాకుండా అన్ని రకాల సమస్యలు తీరుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని గిరిజనులు సద్విని యోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రంలో జేసీ శివ శ్రీనివాస్, జెడ్పిటిసి రేగం మత్స్యలింగం, స్థానిక మండల తాసిల్దార్ రాజలక్ష్మి, ఎంపీడీవో వెంకటరావు, పంచాయ తీరాజ్ ఏఈ సంజీవరావు, ఈవో పీఆర్డి అశోక్ కుమార్, ఎంపిటీసీ రజిని,సర్పంచ్లు బాకురు వెంకట రమణరాజు, నైని సన్నిబాబు, దేవు డుమ్మ, సమిడ వెంకట పూర్ణిమ. నైని రజని, నాగలక్ష్మి, వెంకట్, చిన్నబ్బి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు మహేష్ తదితరులు పాల్గోన్నారు.

సంతృప్తి స్థాయిలో సమస్యల పరిష్కారమే లక్ష్యం : ఎంపీ మాధవి

విశాలాంధ్ర - కొయ్యూరు : ప్రజా సమస్యలను సంతృప్తికర స్థాయిలో పరిష్కారం అందించడంతోపాటు అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందించిందని అరకు ఎంపీ గొడ్డేటి మాధవి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతానికి పటిష్ట చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అరకు పార్లమెంట్ పరిధి అన్ని సచివాలయాల వాలంటీర్లు తమకు సంబంధించిన గృహాలను సందర్శించి జగనన్న సురక్ష కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ నెల ఒకటి నుండి నెలాఖరు వరకు నిర్వహించనున్న జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హులైన వారందరికీ లబ్ధి చేకూర్చనున్నట్లు తెలిపారు. లబ్దిదారులు తమకు అవసరమైన ధ్రువపత్రాల మంజూరుకు కార్యాలయాలు చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా నెల రోజులు పాటు ఉచితంగా అవసరమైన అన్ని రకాల ధ్రువపత్రాలను అందించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరి సమస్యలను పరిష్కరించేందుకు జగనన్న ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నట్లు ఎంపీ తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికై రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ మాధవి కోరారు.

టీడీపీతోనే మత్స్యకారులకు మంచి భవిష్యత్తు

విశాలాంధ్ర - తగరపువలస : మత్స్యకారులకు అండగా నిలిచేది, అన్ని విధాలుగా ఆదుకొని మంచి భవిష్యత్తును ఇచ్చేది తెలుగుదేశం పార్టీయేనని తెలుగుదేశం పార్టీ భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు అన్నారు. మహా నాడు వేదికగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిపెస్టో ప్రచారంలో భాగంగా చైతన్య యాత్ర ద్వారా శనివారం భీమిలి జోన్ 3వ వార్డు బోయవీధికి వచ్చిన నేతలు మత్స్య కారులతో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు, 3వ వార్డు ప్రధాన కార్యదర్శి గొలగాని నరేంద్రకుమార్ %జశీఅంబశ్రీఅఅస్త్ర% ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భీమిలి ఇంచార్జ్ కోరాడ రాజబాబు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం మత్స్యకారులకు పూర్తిగా అన్యాయం చేసిందని అన్నారు. భీమిలిలో ఫిషింగ్ హార్బర్ ప్రతిపాధనలు ఉన్నప్పటికీ వైకాపా సర్కార్ అటువంటి ఆలోచన చేయకపోవడం చాలా దారుణమని అన్నారు. మత్స్యకారుల నాయకుడు, రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు మాట్లాడుతూ గత తెలుగుదేశం పార్టీ హయాంలో మత్స్య కారులకు 50 శాతం సబ్సిడీతో వేటకు సంబందించిన బోట్లు, వలలు, ఇంజన్లు ఇచ్చి ఆదుకున్నారని, కానీ నేటి జగన్ రెడ్డి ప్రభుత్వంలో ఒక్క పథకం కూడా మత్స్యకారులకు లేదని అన్నారు. భీమిలి తీరం వెంబడి రక్షణగోడ కట్టాలని ఎప్పటినుండో విన్నవించుకుంటున్నా పట్టించుకోవడం లేదని అన్నారు. 50 ఏళ్ళు నిండిన మత్స్యకారులకు పింఛన్ కూడా తెలుగుదేశం పార్టీ హాయంలో ఇచ్చిందే తప్ప ఈ ప్రభుత్వంలో ఒక లబ్ది కూడా లేదని అన్నారు. పేరుకే మత్స్యకారుల కార్పొరేషన్ ఏర్పాటు చేశారని, ఒక నయాపైసా లేని కార్పొరేషన్ ఎందుకని ప్రశ్నించారు. ఆయిల్ సబ్సిడీలో కూడా వైకాపా ప్రభుత్వంలో మత్స్యకారులను మోసం చేసిందని అన్నారు. మరలా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి నారా చంద్ర బాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే గాని మాకు న్యాయం జరగదని గంటా నూకరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాసర్ల ప్రసాద్, 3, 2వ వార్డు కార్పొరేటర్లు గంటా అప్పలకొండ, గాదు చిన్ని కుమారి లక్ష్మి, భీమిలి నియోజకవర్గం తెలుగు మహిళ అధ్యక్షురాలు బోయి రమాదేవి, 3వ వార్డు ప్రధాన కార్యదర్శి గొలగాని నరేంద్రకుమార్, పుక్కళ్ళ లక్ష్మి కుమారి, మారోజు సంజీవకుమార్, కనకల అప్పల నాయుడు, వాడమొదలు సత్యారావు, కొక్కిరి అప్పన్న, సంకురుభుక్త జోగారావు, రాజగిరి రమణ, గండిబోయిన పోలిరాజు, కంచెర్ల కామేష్, అప్పికొండ నూకరాజు, వియ్యపు పోతురాజు, జలగడుగుల మురళి, అర్ధపాకల గురునాధ్, నొల్లి రమణ, కుప్పిల గురుమూర్తి, డింగి సత్యన్నారాయణ, దౌలపల్లి హరీష్, వాడమొదలు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ఉచిత సేవలు : కలెక్టర్ మల్లికార్జున

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమం ఎంతగానో ఉపయోగ పడుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ మల్లికార్జున పేర్కొన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన అర్జీలను త్వరత గతిన పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభించారని అన్నారు. అర్హత ఉన్న ఏ ఒక్కరూ లబ్ధి అందకుండా మిగిలిపోకూడదన్న ఉద్దేశంతో ప్రతి ఇంటికి వెళ్లి మరీ ప్రభుత్వ పథకాలు, సేవలు అందించేందుకు ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. జగనన్న సురక్ష మొదటి రోజు కార్యక్రమంలో భాగంగా 22 వార్డు కళాభారతి సచివాలయం, 41 వ వార్డు జ్ఞానాపురం సచివాలయం లలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష క్యాంపులో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ మల్లికార్జున ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విశాఖపట్నం జిల్లాలో 607 సచివాలయాలకు గాను 25 టీములతో 168 క్యాంపులు అన్ని సచివాలయాల పరిధిలోను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈరోజు నుంచి ఈ నెల ఆఖరి వరకు జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించబడునని తెలిపారు. 22వ వార్డులో 238, 41 వ వార్డులో సుమారు 400 మంది దరఖాస్తుదారులు వివిధ రకాల సేవలు కొరకు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. వీరందరికీ కూడా ఈరోజు సాయంత్రం వరకు ప్రజా ప్రతినిధులు, ప్రజలు సమక్షంలో ధ్రువ పత్రాలు మంజూరు చేయడం జరుగునని తెలిపారు. దరఖాస్తు దారులలో అధికంగా కుల, రేషన్ కార్డు , జీవీఎంసీ , ఆధార్ కార్డులో మార్పులు చేర్పుల కొరకు అధికంగా ఉన్నాయని అన్నారు. ఈ నెల రోజులపాటు నిర్వహించే జగనన్న సురక్ష కార్యక్రమంలో 11 రకాల సేవలకు సర్వీస్ ఛార్జ్ లేకుండా ఉచితంగా సేవలు అందించబడునని అన్నారు. కావున ప్రజలందరూ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ సేవలను పొందాలని కోరారు. ప్రజల వద్దకే పరిపాలనను తీసుకెళ్లి ప్రభుత్వ పథకాలు, సేవలు అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ నెల 30వ తేదీ వరకు జగనన్న సురక్ష కార్యక్రమం జరుగుతుందన్నారు. 1902 నంబరుతో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని.. ఎవరూ ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేకుండా ఈ నంబర్‌కు ఫోన్‌చేసి తమ విజ్ఞప్తులను నమోదు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో దక్షణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్, వీఎంఆర్డీఏ చైర్ పర్సన్ అక్కరమాని విజయనిర్మల, జీవీఎంసీ కమిషనర్ సాయి కాంత్ వర్మ, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అవంతి చొరవతో చిట్టివలస చెరువు అధునికరణకు శ్రీకారం

విశాలాంధ్ర - భీమిలి : చిట్టివలస చెరువు ఆధునీకరణకు 6కోట్ల 50 లక్షలు రూ నిధులు మంజూరు చేసి స్థానిక ఎన్నో ఏళ్ళ స్థానిక తగరపువలస ప్రజలు ఆకాంక్ష ను నెరవేర్చిన అవంతి ఎన్నో ప్రభుత్వాలు మారాయి ఎంతో మంది ఇదే భీమిలి నియోజకవర్గంలో ప్రజాప్రతినిధులు గా పాలన అందించారు కానీ ఎన్నో ఏళ్ళ నుంచి చిట్టివలస చెరువు ఆధునీకరణ కు ఎవరూ న్యాయం చేయలేకపోయారు వైసిపి ప్రభుత్వం లో మంత్రి గా ఉన్నప్పుడు నుంచి ప్రభుత్వం తో పట్టువదలని విక్రమార్కుడు లా పోరాడి నేటితో చెరువు ఆధునీకరణ కు నిధులు మంజూరు చేయించి అవంతి చెప్పాడంటే చేస్తాడంతే అనేలా ఈరోజు చెరువు గట్టు ఆధునీకథణ కు శంకుస్థాపన చేసి పనులు ప్రారం భించడం కి శ్రీకారం చుట్టడం జరిగింది. అనంతరం అవంతి శ్రీనివాస రావు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు అభివృద్ధి ని శిలాఫలకాలు వరుకే పరిమితం చేసి తూతూమంత్రంగా పనులు చేసి వదిలిపెట్టారు శాశ్వతంగా చిల్లపేట చెరువును అభివృద్ధి చేయాలనే ఆలోచనే వారిలో ఏకోనాన లేదు సెల్ఫీ చాలెంజ్ లు అంటూ వారు వదిలిపెట్టిన ముళ్ళపొదలకు తుప్పలకు సెల్ఫీ ఫొటోలు తీసుకుని వారు చేసిన ఘనతను వారికి వారే చెప్పుకున్నారు అభివృద్ధి అనేది సెల్ఫీ లలో ఉండదు సమస్య కోసం పోరాడి సమస్యను పరిష్కరిస్తేనే తెలుస్తుంది నేను ఏదైతే చెప్పానో దానికి కట్టుబడి ఉన్నట్లు గా ముఖ్యమంత్రి గారికి సమస్య వివరించి నిదులు మంజూరు చేయించి ఈరోజు నుంచి చెరువు ఆధునీకరణ కు పనులు ప్రారంభంలో చెరువు గట్టు నిర్మించి మొక్కలు నాటి పార్కులా చేయడంతో పాటు, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి, కూర్చొనే విదంగా సిట్టింగ్ ఏర్పాటు చేసి సుందరికరణ చేయడం జరుగుతుందని. దీని వలన చెరువు ఆధునీకరణ ఒకటే కాక సాయింత్రం వేళ పిల్లలు పెద్దలు అంతా సరదాగా గడిపే అవకాశం కలుగుతుందని, హైదరాబాద్ లో ట్యాంక్ బండ్ మాదిరిగా ఒక విధమైన కళ వచ్చి చూసేవారికి ఆహ్లాదకరంగా ఉంటుందని మాటలు తో కోటలు కట్టడం మాకు రాదు చేతలతో చేసి చూపించడమే మాకు తెలిసిన పాలన అభివృద్ధి అనేది వాట్సాప్ గ్రూపుల్లో కనపడదు ఈ నాలుగు ఏళ్ళలో మేము చేసిన అభివృద్ధి కనపడాలంటే వార్డు లలో గ్రామాల్లో కి వెళ్ళి చూస్తే కనపడుతుందని ప్రజలు సమస్యలు పరిష్కారం కై అంచె అంచెలు గా భీమిలి నియోజకవర్గం అభివృద్ధి కై నేను కట్టుబడి ఉన్నానని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జీవియంసి 1,2 వార్డు నాయకులు సచివాలయం కన్వీనర్ లు గృహ సారధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

జువనైల్ జస్టిస్ బోర్డుల చైర్ సభ్యులుగా పని చేయుటకు ధరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు : బాలల సంక్షేమము, సంస్కరణల సేవల శాఖ ఆద్వర్యంలో జువనైల్ జస్టిస్ (పిల్లల రక్షణ, సంరక్షణ) చట్టం 2015, సవరించబడిన చట్టం 2021 ప్రకారం, ఆంధ్రప్రదేశ్ కొత్తగా ఏర్పాటు చేయబడ్డ జిల్లాల్లో చైర్ పర్సన్, మెంబర్లుగా, జువనైల్ జస్టిస్ బోర్డులలలో సోషల్ వర్క్ మెంబర్లుగా సేవలు అందించుటకు గాను అర్హతలు, ఆసక్తి గల అభ్యర్దుల నుండి దరఖాస్తులు ఆహ్వా నిస్తున్నట్లు బాలల సంక్షేమమ, సంస్కరణల సేవల శాఖ జిల్లా పర్యవేక్షణ అధికారి వై. చిరంజీవి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ ధరఖాస్తులను నిర్దేశిత ప్రొఫార్మాలో వారి వారి అర్హతలతో ఈ నెల 13వ తేదీలోగా విజయ వాడలోని ఈ శాఖ డైరెక్టర్ కార్యాలయానికి సమర్పించాలని సూచించారు. విద్యార్హతలు, అనుభవము, ఎంపిక విధానము మరియు ఇతర వివరాలను %http://wdcw.ap.gov.in% అనేవెబ్సైట్ చూడ వచ్చన్నారు. దర ఖాస్తులను స్పీడ్ పోస్ట్ లేదా రిజిస్టర్ పోస్ట్ లో మాత్రమే పంపాలని ఈ మెయిల్స్ ద్వారా పంపిన దరఖాస్తులు లేదా అసంపూర్తి దరఖాస్తులు అంగీకరించబడవని తెలిపారు. ఆసక్తిగల 35 నుండి 65 సంవత్సరాల మధ్య వయసు కలిగి, పిల్లల సేవలో అనుభవంతో పాటు ఇతర అర్హతలు గల అభ్యర్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగ పరిచుకోవాలని ఆయన కోరారు. నిర్దేశించబడిన ప్రొఫార్మాలో నింపబడిన దరఖాస్తుతో పాటు అన్నీ కాపీలు జత చేసిన ధరఖాస్తులను నిర్ణీతి గడువు లోగా డైరెక్టర్, బాలల సంక్షేమమ, సంస్కరణల సేవల శాఖ, విజయవాడ కార్యాల యానికి పంపవలసిందిగా తెలియజేసారు. అభ్యర్థులు ఇతర సమాచారం కొరకు 96661 20169 ఫోన్ నెంబర్ లో సంప్రదించవచ్చని తెలిపారు.

పోరు కేక మహా పాదయాత్రకు సిపిఎం సంఘీభావం

విశాలాంధ్ర - దుంబ్రిగూడ : పోలవరం నిర్వాసితుల పోరు కేక మహా పాదయాత్రకు సిపిఎం పార్టీ నాయకులు శనివారం సంఘీభావం ప్రకటించింది. ఈ సందర్భంగా దుంబ్రిగుడ మండల సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్ పోతురాజు మండల కమిటీ సభ్యులఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సంఘీభావ నిధి విరాళాలను సేకరించారు. ఇక్కడి కేంద్రంలోని వివిధ కిరాణా దుకాణాల్లో చేపట్టిన విరాళాల్లో 1585 రూపాయలు వసూలు చేసినట్లు ఆ పార్టీ మండల కార్యదర్శి పోతురాజు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పునర్వాసం పరిహారం ఇవ్వాలని, గోదావరి వరద నుండి రక్షించడానికి ప్రభుత్వాలు ముందస్తు సహాయక చర్యలు చేపట్టాలని, అలాగే వరదల కారణంగా నష్టపోయిన వారందరికీ నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ తరుణంలో తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పోలవరం నిర్వాసితులకు న్యాయం చేయాలని ఆయన అన్నారు.

జగనన్న సురక్ష కార్యక్రమం

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం మండల కేంద్రం రేఖపల్లి సచివాలయంలో గ్రామ సర్పంచ్ శ్రీ పునేమ్ సరోజిని అధ్యక్షత న శని వారం క్యాంపు ఏర్పాటు చెయ్యటమైనది ఈ క్యాంపును ఉద్దేశించి జె సి ఎస్ మండల కన్వీనర్, బొడ్డు సత్యనారాయణ, ఎస్ సి, ఎస్ టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ డివిజన్ కమిషన్ సభ్యులు సచివాలయ కన్వీనర్ చిక్కాల బాలు మాట్లాడుతూ ఈ యొక్క క్యాంపు నందు 11 రకాల సర్టిఫికెట్లు ఉచిత సర్వీసు చార్జీలతో పొందవచ్చని, ఈ కార్యక్రమాన్ని ప్రజలంతా వినియోగించుకోవాలని, వారన్నారు,అలాగే ఆన్లైన్ చేసుకున్న వారికి ఉచితంగా సర్టిఫికెట్ లు ప్రజాప్రతినిధులు నాయకులు చేతులు మీదుగా ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ ఎన్. శ్రీదర్,, ఎంపిడిఓ, ఇఓ అర్డీ వెంకటేశ్వర్లు, నాయకులు రేఖపల్లి బంధం విజయ లక్ష్మి మాదిరెడ్డి సత్తిబాబు, రేవు బాలరాజు,పునేమ్ సత్యనారాయణ, రెడ్డిమల్ల శ్రీను, రేఖపల్లి కార్యదర్శి. శివ ప్రసాద్,సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు హాజరయ్యారు.

జగనన్న సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - చింతపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన జగనన్న సురక్ష పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని డి ఎల్ పీ ఓ పీ ఎస్ కుమార్ అన్నారు. మండలంలోని మారుమూల పంచాయతీ అయినా అంజలి శనివారం పంచాయతీ కేంద్రంలో ఆ పంచాయతీ సర్పంచ్ పేట్ల రాజబాబు ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎంపీడీవో ఆశాజ్యోతి తో కలసి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన జగనన్న సురక్ష పథకాన్ని లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ఈ పథకం అర్హులకు వరమన్నారు. ఈ పథకం ద్వారా ప్రతి ఒక్కరికి 11 రకాల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అర్హత గల ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని సచివాలయ వ్యవస్థ ద్వారా ధ్రువీకరణ పత్రాలు పొందడంతో పాటు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అందిపుచ్చుకోవాలని ఆయన సూచించారు. అనంతరం పలువురికి కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలను ఎంపీడీవో ఆశాజ్యోతి, సర్పంచ్ రాజబాబులతో కలిసి ఆయన లబ్ధిదారులు అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సాగిన వెంగళరావు, పంచాయతీ కార్యదర్శి శివ, మాజీ ఎంపీటీసీ సభ్యుడు పేట్ల పోతురాజు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు

వరి నారుమడులను మెత్తగా కలియదున్నాలి : ఏవో ఉమాదేవి

విశాలాంధ్ర - కొయ్యూరు : వరి నారుమడులలో యాజమాన్య పద్ధతులను పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని మండల వ్యవసాయ అధికారిణి ఉమాదేవి సూచించారు. ఖరీఫ్ సాగుకు వరినారు మడులు వేసుకునే రైతాంగం మూడు నాలుగు సార్లు భూమిని మెత్తగా కలియదున్నాలని రైతాంగానికి సూచించారు. మండలంలోని రావణాపల్లి లో వ్యవసాయ సిబ్బందితో ఏవో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన వరి నారుమళ్ళను తయారు చేసేవారు ఎకరాకు ఐదు సెంట్ల నారుమడి తయారు చేసుకోవాలన్నారు. ఆకు పోసేందుకు సిద్ధం చేసుకున్న వరి నారుమడులలో పశువుల గత్తాన్ని వేసి బాగా కలియదు న్నాలన్నారు. నారుమడులలో వరిపూక వేయడం వల్ల నారు వేర్లు తెగిపోకుండా మెత్తగా తీసుకునేందుకు వీలుంటుందని తెలిపారు. ఎకరాకు 25 కేజీల విత్తనాలు సరిపోతాయని వరి నారుమడులలో సస్యరక్షణ యాజమాన్య పద్ధతులను సక్రమంగా పాటిస్తే ఆరోగ్యవంతమైన వరినారు లభిస్తుందని తద్వారా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులను సాధించవచ్చునని ఏవో ఉమాదేవి సూచించారు. ఖరీఫ్ వ్యవసాయ సాగుకు సన్నద్ధమైన గిరి రైతాంగం తగు సలహా సూచనల కోసం స్థానిక వ్యవసాయ సిబ్బందిని సంప్రదించవచ్చునని ఆమె తెలిపారు.

భవిషత్‌పై భరోసా బస్సు యాత్ర...

విశాలాంధ్ర - మధురవాడ : సైకో జగన్ పాలనలో బ్రతుకులు ఛిద్రమైన రాష్ట్ర ప్రజలకు భవిష్యత్ పై భరోసాయిస్తూ తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు ప్రారంభించిన భవిష్యత్తు గ్యారంటీ బస్సు యాత్ర లో భాగంగా భీమిలి నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్ కోరాడ రాజబాబు ఆదేశాలతో 5, 7 వార్డు కార్పొరేటర్లు మల్లి హేమలత, పిళ్ళా.మంగమ్మ ల ఆధ్వర్యం లో ఆయావార్డల నుండి శనివారం భారీ ద్విచక్రవాహన ర్యాలీ బయలు దేరి ఋషి కొండ వద్ద జిల్లా నాయకుల యాత్రలో కలిశారు. ఎండాడ గీతం యూనివర్సిటీ రోడ్డు దుర్గాలమ్మ గుడి వద్ద అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించి యాత్ర ప్రారంభించారు. నిబంధనలకు విరుద్ధంగా బోడి గుండు చేసిన ఋషికొండ వద్ద, చంద్ర బాబు నాయుడు హయాంలో అభివృద్ధి చేసిన ఐటీ రంగాన్ని నేడు జగన్ ప్రభుత్వం నిర్వీర్యం చేయగా నేడు ఖాళీ అయిన ఐటీ హబ్ వద్ద, భూ కబ్జా చేసి అత్యంత చౌకగి సూట్ కేస్ కంపెనీలకు ధారా దత్తం చేసిన ఎన్‌సిసి భూముల వద్ద, జీవీఎంసీ ఏడవ వార్డులో తెలుగుదేశం పార్టీ హయాంలో నిర్మించిన టిడ్కో గృహాలను ఇప్పటికీ లబ్ధిదారులకు ఇవ్వకుండా శిధిలావస్థకు తీసుకు వచ్చిన టిడ్కో గృహాల వద్ద సెల్ఫీల కార్యక్రమా లను నిర్వ హించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ప్రజలను ఒక ఛాన్స్ ఇవ్వాలంటూ ప్రాదయపడ్డ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయిన తరువాత ఈ నాలుగు ఏళ్ల పరిపాలనలో తనకు ఛాన్స్ ఇచ్చిన ప్రఝవకు న్యాయం చేసి, వారు రోడ్డున పడే సాయి విమర్శించారు. పథకాల పేరిట ఒక చేత్తో చిల్లర ఇస్తూ మరో చేతితో ఏ ప్రభుత్వం చేయని విధంగా ధరలు పెంచిందే గాక అనేక రకాలైన ఆంక్షలు విధిస్తూ సామాన్యుడి నడ్డి విరగ్గొడుతున్నారని ధ్వజమెత్తారు. దీనిని గమనిస్తున్న రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపించి, అనుభవం గల నేతగా ప్రజల భవిష్యత్తు బాగుండాలని ఉద్దేశంతోనే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భవిష్యత్ గ్యారెంటీ బస్సు యాత్రను ప్రారంభించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కళా వెంకట్రావు, బండారు సత్యనారాయణమూర్తి, మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, విశాఖ పార్లమెంటరీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు విశాఖ పార్లమెంటరీ కార్యదర్శి పాసర్ల ప్రసాద్, బిమిలి నియోజకవర్గం సమన్వయకర్త కోరాడ రాజబాబు,రాష్ట్రకార్యదర్శి మొల్లి లక్ష్మణరావు, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి పిల్లా వెంకట్రావు, ఐదు, ఏడో వార్డుల అధ్యక్షులు, కార్యదర్శులు,ఆ వార్డుల తెలుగు దేశంపార్టీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయండి

డీటీసీ విశ్వేశ్వరనాయుడు

విశాలాంధ్ర - దుంబ్రిగుడ : కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అల్లూరి జిల్లా డిటిసి విశ్వేశ్వర నాయుడు చెప్పారు. జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన అవగాహన కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో శనివారం దుంబ్రిగూడ, కిల్లోగూడ పిహెచ్ సి లో పనిచేస్తున్న వైద్య సిబ్బందికి నిర్వహించారు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఈ వ్యాధిపై ప్రతి ఇంటింటికి వైద్య సిబ్బంది వెళ్లి అవగాహన పరచాలన్నారు. శరీరంపై స్పర్శ లేని రాగి రంగు గల మచ్చలు ఏర్పడటం, కనుబొమ్మలోని కను వెంట్రుకలు రాలిపోవడం, అరచేతులు అరికాళ్ళలో స్పర్శ లేకపోవడంతో పాటు చేతి వేళ్ళు, కాలు వేళ్ళు వంకర్లు తిరిగి ఉన్నట్లయితే అవి కుష్టు వ్యాధి లక్షణాలని చెప్పారు. వీటిపై వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజల్లో అవగాహనపరిచి నిర్మూలనకు ప్రత్యేక కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ సిల వైద్యాధికారులు కే కరుణ, ప్రేమ, పెద్ద సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజలపై సర్దుబాటు చార్జి బారాలను ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర - రాజవొమ్మంగి : రాష్ట్ర ప్రభూత్వం ప్రజలపై మోపుతున్న విద్యుత్ చార్జీల పెంపు,సర్దుబాటు చార్జీలు, ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లకు వ్యతిరేఖంగా సీపీఎం, సీఐటీయూ, ప్రజాసంఘాలు ఆధ్వర్యంలో శనివారం స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు, ఈ సందర్భంగా సిపిఎం, సిఐటియు, ప్రజాసంఘాల నాయకులు పొత్తూరు సత్యనారాయణ, పి.రామరాజు,టి శ్రీను తదితరులు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాల వలన ప్రజలకు కరెంట్ బిల్లు చుడగానే షాక్ కొట్టే విధంగా ఉందన్నారు, ఇప్పటికే స్లాబులు మార్చి భారం మోపారని, ఇప్పుడు ప్రజల కళ్ళు కప్పి గత పది సంవత్సరాల కాలంలో వాడుకొన్న కరెంటుకు బల్లులు కట్టినా మల్లి సర్దుబాటు ఛార్జిల పేరుతో ప్రజల నెత్తిన తాజాగా వచ్చే నాలుగు సంవత్సరాలలో 31 వేల కోట్ల భారం ప్రజలపై మోపనున్నారని విమర్శించారు, గత మే నెల బిల్లుల్లో 2014 సంత్సరంలో వాడుకున్న కరెంటుకు మల్లీ యూనిట్ కు 20 పైసలు,2021మే నెలలో వాడిన విద్యుత్తు యూనిట్ కు మరో 20 పైసలు,2023 ఏప్రిల్ నెలలో ఉపయోగించిన కరెంట్ యూనిట్ కు 40 పైసలు కలిపి కరిపి మొత్తం 80 పైసలు చొప్పున రాష్ట్ర ప్రభుత్వం జనం నెత్తిన భారం మోపిందని ఆవేదన వ్యక్తం చేశారు, ప్రభుత్వాన్ని విద్యుత్ రంగాన్ని అదాని కంపెనీలకు కట్టాబెడుతున్నారని మండిపడ్డారు,మన రాష్ట్రంలో 30 సంవత్సరాలపాటు వ్యవసాయానికి విద్యుత్ మొత్తం తయారు చేసే ఒప్పందం అదానికే ఇచ్చారన్నారు, విదేశాలనుండి బొగ్గు సరఫరా చేసేది,బొగ్గు రవాణా చేసే ఓడరేవులు, తాజాగా స్మార్ట్ మీటర్లు తయారు చేసే కంపెనీ అదానికి,కార్పొరేట్లకు లాభాలు కట్టబెట్టడం ద్వారా మోడీ,జగన్ లు తమ జేబులు నింపుకుంటున్నారని విమర్శించారు,ప్రజలపై ట్రూ అఫ్ ఛార్జిల బారాన్ని ఉపసంహరించాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన విద్యుత్ సంస్కరణల చట్టాన్ని ఉపసంహరించుకోవాలని, ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్లు పెట్టే ప్రత్తిపాదనను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసారు, ఈ ధర్నాలో సిపిఎం, సీఐటీయూ, ప్రజాసంఘాలు నాయకులు జర్తా రాజు, మణుగుల రాజుబాబు, మణుగుల కృష్ణ, జర్తా కుశల, ఈశ్వరరావు, రమణ తదితరులు పాల్గొన్నారు.

విస్తృతంగా వాహనాల తనిఖీ

విశాలాంధ్ర/ మారేడుమిల్లి : మారేడుమిల్లి మండలంలో జీఎంవలసి జంక్షన్ సమీపంలో ముమ్మరంగా వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై ఎన్ రాము మాట్లాడుతూ ప్రతి ఒక్కరు లైసెన్స్ కలిగి ఉండాలని ఫిట్నెస్ కలిగిన వాహనాలు మాత్రమే వినియోగించాలని వాహనదారులకు పిలుపునిచ్చారు... సరైన పత్రాలు లేకపోతే వాహనాలను సీజ్ చేసి జరిమానం విధించడం జరుగుతుందన్నారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు వాహనాల్లో గంజాయి వంటి అక్రమ రవాణా చేపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మైనరులకు వాహనాలు నడిపితే వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందని, కావున తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా జాగ్రత్త పడాలని ఆయన సూచించారు... వాహనాలను అధిక వేగంతో నడపరాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మారేడుమిల్లి ఏ ఎస్ ఐ కృష్ణ,హెడ్ కానిస్టేబుళ్ రత్నం పాల్గొన్నారు.

పోలవరం నిర్వాసితులను ఆదుకోవాలి..

విశాలాంధ్ర - రాంబిల్లి : పోలవరం నిర్వాసితులను ఆదుకోవాలని సిపిఎం అధ్వర్యంలో నిర్వహిస్తున్న పాదయాత్ర జయ ప్రథంకై విరాళాలు సేకరణ చేస్తున్నట్లు సిపిఎం మండలశాఖ కార్యదర్శి జి.దేముడునాయుడు అన్నారు. శనివారం ఆయన పలువురు నేతలుతో కలిసి పెదకలవలాపల్లి, వెల్చురు, రాంబిల్లి గ్రామాల్లో పర్యటించి విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా దేముడునాయుడు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు కోసం తమ భూములను, ఇళ్ళను, గ్రామాలను త్యాగం చేసిన 1లక్షా 6 వేల కుటుంబాలకు పునరావాసం కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా ఉన్నాయని మండిపడ్డారు. గత ఏడాది పోలవరంలో వరదలు సంభవించడంతో గ్రామాలు మునిగిపోయి వేలాది మంది ప్రజలు కొండలు, చెట్లు ఎక్కి తమ ప్రాణాలు కాపాడుకున్నారన్నారు. ప్రాజెక్టు ప్రారంభమై ఏళ్ళు గడుస్తున్న నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టప్రకారం పునరావాసం కల్పించంలో మోసం చేశాయన్నారు. ఇప్పటికైన పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కారానికి చట్టప్రకారం నిధులు కేటాయించి వారిని ఆదుకోవాని లేకుంటే ఈ ఉద్యమం రాష్ట్రవ్యాప్త ఉద్యమంగా జరుగుతుందని దేముడునాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు ఎన్.నారాయణరావు, బైరాము, సిహెచ్ నూకన్న తదితరులు ఉన్నారు.

గిరి ప్రదక్షిణ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ మల్లికార్జన

విశాలాంధ్ర - సింహాచలం : నేడు గిరి ప్రదక్షిణకు సంబంధించి జరుగుతున్న ఏర్పాట్లను శనివారం జిల్లా కలెక్టర్ డా. ఏ . మల్లికార్జున అధికారులతో కలిసి పరిశీలించారు. గిరి ప్రదక్షిణ మార్గంలో కలెక్టర్ పర్యటించారు. లుంబినీ పార్కు , వెంకోజీపాలెం , మాధవధార ప్రాంతాలను పరిశీలించి అక్కడ చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఎక్కడికక్కడ సదుపాయాలు ఏర్పాటు చేయాలని అన్నారు. జాయింట్ కలెక్టర్ కేఎస్ విశ్వనాథన్, జీవీఎంసీ కమిషనర్ సాయి కాంత్ వర్మ, సింహాచల దేవస్థానం ఈవో త్రినాధరావు తదితరులు పాల్గొన్నారు.

జూన్‌లో విశాఖపట్నం పోర్టు సరికొత్త రికార్డు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : విశాఖపట్నం పోర్టు అథారిటీ జూన్ 2023 కు గాను ఒక నెలలో అత్యధిక కంటైనర్లను రవాణా చేసిన ఘనతను సాధించింది. జూన్ 2023లో 63256 టియాయూల కంటైనర్లను హ్యాండ్లిల్ చేసి ఒక నెలలో అత్యధిక సరుకు రవాణా రికార్డును నెలకొల్పింది. గతంలో మే 2023న చేసిన 61468 టియాయూల కంటైనర్ల రవాణానే ఇప్పటి వరకూ ఒక నెలలో చేసిన అత్యధిక కంటైనర్ల రవాణాగా ఉండేది. ఈ సరుకును మొత్తం 49 షిప్పుల ద్వారా పోర్టు హ్యాండిల్ చేసింది. గత రికార్డులో సైతం పోర్టు 49 కంటైనర్ల ద్వారానే సరుగు రవాణాను చేసింది. విశాఖపట్నం పోర్టు అథారిటీ పరిధిలో 2003లో కంటైనరల్ టెర్మినల్ ను మొదలు పెట్టినప్పటి నుంచి ప్రతి ఏటా అత్యధిక సమార్థ్యాన్ని కనబరుస్తూ అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. భారత తూర్పు తీరంలో ఉన్న విశాఖపోర్టు సహజసిద్ధంగా ఏర్పడటంతో పాటు అత్యంత లోతైనది కావడంతో భారీ కంటైనర్లను హ్యాండిల్ చేసే అవకాశం కలిగింది. విశాఖపట్నం పరిసర ప్రాంతాల నుంచి వివిధ రకాల సరుకు రవ్వాణా చేయడం ద్వారా సరుగు హ్యాండ్లింగ్ లో ప్రగతిని సాధిస్తోంది. బియ్యం, మొక్క జొన్న , ఫెర్రో, ఘనీభవించిన సముద్ర ఉత్పత్తులు, మెటల్స్ రసాయనాలు, మందుల ఎగుమతులు దిగుమతులతో ఈ వృద్ధిని సాధించింది. భారత దేశంలో 26.36 శాతం సముద్ర ఉత్పత్తులను ఎగుమతులు చేస్తూ దేశంలోనే విశాఖ పట్నం పోర్టు అథారిటీ అన్ని మేజర్ పోర్టుల కంటే ఎంతో ముందు ఉంది. సముద్ర ఉత్పత్తులను ఎగుమతి చేసే ఎగుమతి దారులు రాష్ట్రంలో ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. దీంతో పాటు పొరుగునే ఉన్న ఒడిషా సైతం ఇక్కడ మెయిన్ లైన్ సర్వీసులు ఉండటం వల్ల తమ సముద్ర ఉత్పత్తులను సైతం విశాఖ పోర్టు నుంచే చేయడానికి అశక్తి కనబరుస్తోంది. విశాఖ పోర్టు ఎగుమతుల పెరుగుదలలో ఉత్తర మధ్య ఆంధ్ర ప్రదేశ్, దక్షిణ మధ్య ఒడిషా, చత్తీస్ ఘడ్ ప్రాంతాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ ప్రాంతాలకు రోడ్డు రైలు సౌకర్యాలు పెరగడంతో సరుకు రవాణాలో పెరుగుదల నమోదు అవుతోంది. పశ్చిమ మహారాష్ట్ర, తెలంగాణా, ఉత్తర, పశ్చిమ ఒడిషా, దక్షిణ ఆంధ్రా ప్రాంతాల నుంచి విశాఖ పట్నం పోర్టు ద్వారా సరుకు రవాణాను పెంపొందించేందుకు రోడ్డు సదుపాయాన్ని పోర్టు విస్తరిస్తోంది. విశాఖపట్నం పోర్టు 2022-2023 ఆర్థిక సంవత్సరంలో 73.73 మెట్రిక్ టన్నుల సరుకు రవాణా చేసి దేశంలోని అన్ని మేజర్ పోర్టులలో 4వ స్థానంలో భారత తూర్పు తీరంలోని పోర్టులలో రెండో స్థానంలోనూ నిలిచింది. 2025 ఆర్థిక సంవత్సరం నాటికి 100 మెట్రిక్ టన్నుల సరుకును రవణా చేసేందుకు పోర్టు తన సమార్థ్యాన్ని పెంచుకోవడంతో పాటు మౌలిక వసతుల అభివృద్ధిలో శరవేగంగా దూసుకుపోతోంది. ఇందులో కంటైనర్ల రవాణా కూడా ఉంది. ఈ దిశగా ముందుకు వెళ్లేందు పోర్టు పలు పనులను చేపడుతోంది, పోర్టు సామర్థ్యాన్ని పెంచడం , రోడ్డు కనెక్టివిటీ పెంచడం, రైలు కనెక్టివిటి పెంచడం అవసరమైన మౌలిక వసతులను ఏర్పాటు చేయడం ద్వారా కార్గో ను పెంచే దిశగా పోర్టు ప్రణాలికలు వేసి అచరణలో దూసుకుపోతోంది.